EMERGING SCHOLARS SERIES

ఒగ్గు కథ అనువాదం తులనాత్మక అనుశీలన

eISBN: 978-81-686924-7-3

ఒగ్గు కథ కళాకారులు

మల్లన్న పట్నం

By:

MILKURI RAMYA

ORCID 0009-0000-2695-4310

https://doi.org/10.66483/ess.ed.2026.0004

JNANASETU PRESS

JNANASETU RESEARCH SERVICES (OPC) Pvt. Ltd.

శీర్షిక :

ఒగ్గు కథ అనువాదం - తులనాత్మక అనుశీలన

Milkuri Ramya
E Mail : ramyamilkuri03@gmail.com
ORCID: https://orcid.org/0009-0000-2695-4310
https://doi.org/10.66483/ess.ed.2026.0004

Author profile

Milkuri Ramya holds a Master's degree in Telugu from the University of Hyderabad. She is deeply interested in Telugu literature, folklore, and translation studies, with a particular focus on the relationship between language, culture, and literary expression.

As part of her postgraduate studies, she completed a dissertation titled "Oggu Katha Anuvadam – Anusheelana" , which explores the challenges and possibilities of translating Oggu Katha, a significant folk narrative tradition of Telangana. She also successfully completed the National Translation Mission (NTM) Intensive Translation Training Programme, further strengthening her interest in translation research and practice.

Ramya presented a research paper titled "Challenges in Translating Cultural Depths in Oggu Katha" at a National Seminar organised by Christ College, Rajkot, Gujarat. Her academic interests include Translation Studies, Folklore Studies, Cultural Studies, and Telugu Literary Criticism.

Copyright

© Milkuri Ramya, 2026

First Published in 2026 by JNANASETU PRESS

eISBN: 978-81-686924-7-3

All rights reserved. No part of this publication may be reproduced or transmitted in any form without prior permission from the publisher.

This book is based on a revised version of the dissertation submitted in partial fulfilment of the M.A. programme, completed in May 2025, offered by the Department of Telugu, School of Humanities, University of Hyderabad, Hyderabad

Publisher Website: https://jnanasetupress.com

DOI: https://doi.org/10.66483/ess.ed.2026.0004

సారాంశం (Abstract)

తెలంగాణ జానపద సాహిత్య సంప్రదాయంలో ఒగ్గు కథ ప్రముఖ కళారూపం. శతాబ్దాలుగా మౌఖిక సంప్రదాయంలో కొనసాగుతున్న ఈ ప్రక్రియ తెలంగాణ ప్రజల సంస్కృతి, ఆచారాలు, విశ్వాసాలు, జీవన విధానం, భాషా వైవిధ్యానికి ప్రతిబింబంగా నిలుస్తుంది. ఒగ్గు కథలు కేవలం వినోద సాధనాలు మాత్రమే కాకుండా సమాజపు సాంస్కృతిక అంశాలను తరతరాలకు అందించే వారసత్వ సంపదగా గుర్తింపుపొందాయి.

ప్రస్తుత అధ్యయనం ఒగ్గు కథ అనువాద ప్రక్రియను కేంద్రంగా చేసుకొని, అనువాదంలో ఎదురయ్యే భాషాపరమైన, సాంస్కృతిక పరమైన సవాళ్లను విశ్లేషిస్తుంది. జానపద కథనాలలో అంతర్లీనంగా ఉండే ప్రాంతీయ పదజాలం, సామెతలు, జాతీయాలను మరో భాషలోకి తీసుకువెళ్లే క్రమంలో అనువాదకుడు ఎదుర్కొనే సమస్యలను ఈ పరిశోధన పరిశీలిస్తుంది. అలాగే మూలంలోని భావసంపదను, జానపద స్వరూపాన్ని, సాంస్కృతిక ప్రత్యేకతను కాపాడుతూ లక్ష్యభాష పాఠకులకు అర్థవంతంగా అందించే అనువాద వ్యూహాలను చర్చిస్తుంది.

ముఖ్య పదాలు (key words):

ఒగ్గు కథ, ఒగ్గు, ఒగ్గోళ్ళు, బీరోళ్ళు, జానపద సాహిత్యం, అనువాదం, భాషాంశాలు, సాంస్కృతికాంశాలు.

Table of figures

పేజీ నెం.

1. ఒగ్గు కథ కళాకారులు…………………… ……………….……7
2. బీరప్ప పట్నం ………………………..……………………..8
3. మల్లన్న పట్నం ……………………………………….……..9
4. ఒగ్గు కథ ప్రదర్శిస్తున్న కళాకారులు ………...………………….10
5. వస్త్రధారణ ………………………………..……………….45
6. ఒగ్గు డోలు ……………………...……………………….47
7. తాళాలు ……………………………..…………………….48

విషయసూచిక

పేజీ నెం.

అధ్యాయం 0 : పరిచయం...i – iii

0.1 పరిశోధనాంశ వివరణ...i

0.2 పూర్వ పరిశోధనలు..i

0.3 పరిశోధన ఆవశ్యకత...i

0.4 పరిశోధన పరిధి ii

0.5 ఊహా పరికల్పన ii

0.6 అధ్యాయాల విభజన ii

0.7 పరిశోధన లక్ష్యం iii

అధ్యాయం 1 : రచయితల పరిచయం..1- 4

1.1 రచయితల పరిచయం 1

1.2 డా. ఆర్ వాసుదేవ్ సింగ్ 1

1.2.1 పుస్తకాలు, వ్యాసాలు, అంతర్జాతీయ గుర్తింపు........2

1.2.2 ఒగ్గు కథ పై పరిశోధన 2

1.3 డా. శ్రీదేవి 3

అధ్యాయం 2 : జానపద కళారూపాలలో ఒగ్గు కథ - ఆవిర్భావ వికాసం..5- 10

2.1 పరిచయం 5

2.2 ఒగ్గు పదము, అర్థము 5

2.3 ఒగ్గు కథ ఆవిర్భావ వికాసం 6

2.4 ఒగ్గు కథ ప్రదర్శన 9

అధ్యాయం 3 : అనువాదం – భాషాంశాలు – తులనాత్మక అనుశీలన.....11-38

3.1 నామవాచకాలు...12

3.1.1 వదిలివేయబడిన నామవాచకాలు...........................12

3.1.2 అదనంగా చేర్చబడిన నామవాచకాలు......................16

3.1.3 నామవాచకాలు – పాక్షికానువాదం, ఆదానం.............18

3.1.4 సర్వనామాలుగా మార్చబడిన నామవచకాలు............23

3.2 సర్వనామాలు..24

3.2.1 వదిలివేయబడిన సర్వనామాలు...........................24

3.2.2 అదనంగా చేర్చబడిన సర్వనామాలు......................25

3.2.3 సర్వనామాలు – పాక్షికానువాదం.........................25

3.3 విశేషణం...26

3.3.1 వదిలివేయబడిన విశేషణాలు 27

3.4 క్రియ 27

3.4.1 వదిలివేయబడిన క్రియలు..................................28

3.4.2 క్రియా భేదాలు..28

3.5 వచనం..28

3.5.1 వచన భేదాలు..30

3.6 విభక్తి 32

3.6.1 విభక్తి భేదాలు...32

3.7 వాక్య నిర్మాణం..33

3.8 జాతీయాలు...36

3.9 సామెతలు...37

3.10 ధ్వన్యనుకరణాలు 37

అధ్యాయం 4 : అనువాదం, సాంస్కృతికాంశాలు, తులనాత్మక పరిశీలన 39- 51

4.1 కులవాచకాలు...40

4.2 బంధువాచకాలు...42

4.3 ఆచారాలు 43

4.4 వస్త్రధారణ..45

4.5 వాయిద్యాలు 47

ముగింపు 49

ఉపయుక్తగ్రంథాలు 51

0. పరిచయం

0.1 పరిశోధనాంశ వివరణ

నా పరిశోధన అంశం ఒగ్గు కథ అనువాదం తులనాత్మక అనుశీలన. డా॥ ఆర్. వాసుదేవసింగ్ గారు రాసిన *ఒగ్గు కథ-అభినయ సమన్వయం (చుక్క సత్తయ్య బీరప్ప చతుర్విధాభినయ చర్చ)* అను పుస్తకాన్ని Dr. శ్రీదేవి గారు ఆంగ్లములోకి *oggu katha – accompanied imitations and expressions* అను పేరుతో అనువదించారు. ఈ అనువాదంలో భాషాంశాలు, సాంస్కృతికాంశాలు, బంధువచాకాలు, వృత్తి పరమైన అంశాలను అనువాదం చేసినప్పుడు ఎదుర్కున్న సమస్యలు, పరిష్కారాలు తెలుపడం నా పరిశోధనలో భాగం.

0.2 పూర్వ పరిశోధనలు

1. సరిత, ధరంసోత్. *వరంగల్ జిల్లా ఒగ్గు కథలు – పరిశీలన.* పిహెచ్ డి సిద్ధాంత గ్రంథం హైదరాబాద్ విశ్వవిద్యాలయం: 2023.
2. భిక్షు, N. J. A. *Theatrical Study of Oggu Katha A Narrative Folk Form of a Pastoral Community in Andhra Pradesh*. పిహెచ్ డి సిద్ధాంత గ్రంథం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం:2000.
3. హరికృష్ణ, మామిడి. *కళా తెలంగాణం*, హైదరాబాద్. భాషా సాంస్కృతిక శాఖ కళాభవన్ రవీంద్రభారతి: 2017.

0.3 పరిశోధన ఆవశ్యకత

ఒక ప్రాంతానికి సంబంధించిన జానపద కళారూపం మీద వచ్చిన ఆంగ్ల అనువాద గ్రంథం మీద తులనాత్మక పరిశోధన చేయడం ద్వారా అనువాదంలో ఎటువంటి సమస్యలు ఏర్పడుతున్నాయి, వాటికి ఏ పరిష్కారాలున్నాయి, అనేది తరువాతి అనువాదకులకు అవగతం అవుతుంది.

ఒగ్గు కథ స్వరూప, స్వభావాలను ఈ గ్రంథం తెలుపుతుంది. ఇది తెలుగు ప్రాంతానికి సంబధించిన జానపద కళారూపం దీనిలో తెలుగు వారి ఆచార వ్యవహారాలు, సాంస్కృతిక అంశాలు, సంబంధవాచకాలు తదితర అంశాలు ప్రతిబింభిస్తాయి. వాటిని ప్రసిద్ధ పరిచి తెలుగు వారికి మాత్రమే కాకుండా విశ్వవ్యాప్తం చేసి జానపద కళారూపాలను సంరక్షించి వాటికి ఒక స్థానాన్ని స్థిరపరచే ఆవశ్యకత ఉంది. కాబట్టి ప్రస్తుత ఈ పరిశోధన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

0.4 పరిశోధన పరిధి

2008 లో డా. ఆర్ వాసుదేవ సింగ్ గారు రాసిన *ఒగ్గు కథ అభినయ సమన్వయం* అను గ్రంథాన్ని డా. శ్రీదేవి గారు *oggu katha accompanied imitations and expressions* అను పేర ఆంగ్లంలోకి చేసిన అనువాదంతో పోల్చి అందులోని భాషాంశాలు, సాంస్కృతికాంశాలను అనువాదం చేసేటప్పుడు ఎదురైన సమస్యలు, వాటి పరిష్కారాలు మాత్రమే తెలియజేస్తాను.

0.5 ఊహా పరికల్పన

జానపద కళారూప అనువాదంలో వచ్చే సమస్యలు వాటి పరిష్కారాలతో పాటు తెలుగు వారి ఆచార, సంస్కృతి, సంప్రదాయములు, వృత్తిగత అంశములను, బంధువాచకాలను విశ్వ వ్యాప్తం చేయడం.

0.6 అధ్యాయాల విభజన

ఒగ్గు కథ అనువాదం తులనాత్మక అనుశీలన అను నా పరిశోధనని నాలుగు అధ్యాయాలుగా విభజించాను.

అవి:

1. రచయితల పరిచయం
2. జానపద కళా రూపాలలో ఒగ్గు కథ - ఆవిర్భావం వికాసం
3. అనువాదం - భాషాంశాలు - తులనాత్మక పరిశీలన
4. అనువాదం - సాంస్కృతిక అంశాలు - తులనాత్మక పరిశీలన

0.7 పరిశోధన లక్ష్యం

ఒగ్గు కథ-అభినయ సమన్వయం అను గ్రంథాన్ని Dr. శ్రీదేవి గారు ఆంగ్లములోకి అనువదించిన *oggu katha – accompanied imitations and expressions* అను గ్రంథంతో తులనాత్మకంగా పరిశీలించి అనువాద సమస్యలను వాటికి పరిష్కారాలను తెలియపరచడం ఈ పరిశోధన లక్ష్యం.

అధ్యాయం - 1

1.రచయితల పరిచయం

1.1 రచయితల పరిచయం

ఒగ్గు కథ–అభినయ సమన్వయం అను గ్రంథాన్ని డా. రామచందర్ వాసుదేవ్ సింగ్ గారు 2008 వ సంవత్సరంలో రాసారు. దీనిని డా. శ్రీదేవి గారు *oggu katha - accompanied imitations and expressions* అను పేరుతో 2011 వ సంవత్సరంలో అనువదించారు.

1.2 డా. ఆర్ వాసుదేవ సింగ్ (Dr. R vasudev singh)

డా. రామచందర్ వాసుదేవ్ సింగ్ గారు సావిత్రి భాయి, రామచంద్ర సింగ్ అను దంపతులకు 30 వ తేది జూలై నెల 1963 వ సంవత్సరంలో జన్మించారు. ఈయన కూచిపూడి నాట్యంలో బి.ఏ, ఎం.ఏ డిగ్రీలు పూర్తి చేసారు. ఆ తర్వాత జానపద కళల శాఖలో ఎం.ఫిల్, పిహెచ్.డి పట్టా పొందారు.

డా. రామచందర్ వాసుదేవ్ సింగ్ పరిశోధనా రంగంలో మాత్రమే కాకుండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల సాంస్కృతిక శాఖల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు.

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత & సంస్కృతి కమిషన్ - భాషా సంస్కృతి శాఖలో [Andhra Pradesh State Creativity & Culture Commission (Dept. of Language and Culture)] మేనేజర్(manager), అసిస్టెంట్ డైరెక్టర్(assistant director)గా పనిచేసారు.
- తెలంగాణ సంగీత నాటక అకాడమీలో ప్రోగ్రామ్ ఆఫీసర్(programme officer) గా సేవలు అందించారు.

- 30 సంవత్సరాలపాటు శాస్త్రీయ, జానపద నృత్య బోధనలో అనుభవం కలిగినవారు.

1.2.1 పుస్తకాలు, వ్యాసాలు, అంతర్జాతీయ గుర్తింపు

అభినయ శాస్త్రానికి ఆయన అందించిన విశ్లేషణలు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ప్రాచుర్యం పొందాయి. 10కి పైగా పరిశోధనా పుస్తకాలు (ISBN నంబర్లతో) రచించారు. 25కి పైగా పరిశోధన వ్యాసాలు, 13 సంపాదకీయాలు, 19 అంతర్జాతీయ, జాతీయ సదస్సుల్లో ప్రవేశపెట్టిన పత్రాలు, 2 లెక్చర్ డెమాన్స్ట్రేషన్లు(Lecture Demonstrations) ఆయన పరిశోధనా వ్యాప్తిని సూచిస్తాయి.

తెలుగు పుస్తకాలు

1. ఒగ్గు కథ – అభినయ సమన్వయం
2. కంగుండి కుప్పం వీధి నాటకాలు – శాస్త్రానుసంధానం
3. కళ వ్యాసావళి
4. కూచిపూడి పగటివేషాలు
5. మార్కండేయ యక్షగానం
6. తెలుగు కళారూపాల చరిత్ర

ఈయన తెలుగులో రాసిన ఒగ్గు కథ – అభినయ సమన్వయం, కంగుండి కుప్పం వీధి నాటకాలు – శాస్త్రానుసంధానం అను రెండు పుస్తకాలు కన్నడం, ఆంగ్లంలోకి అనువదించబడ్డాయి.

1.2.2 ఒగ్గు కథపై పరిశోధన

ఒగ్గు కథను నాట్యశాస్త్ర అనుసంధానంతో విశ్లేషించిన అతి కొద్దిమంది పరిశోధకుల్లో ఆయన ఒకరు. ఈ పరిశోధన వల్ల ఒగ్గు కథ ప్రదర్శనా విధానం మరింత ప్రామాణికతతో రూపుదిద్దుకుంది. తెలంగాణ జానపద కళారూపాలను శాస్త్రీయంగా

విశ్లేషించి, వాటి ప్రాముఖ్యతను విశ్వస్థాయికి తీసుకెళ్లిన ఈ పరిశోధకుని కృషి భవిష్యత్ తరాలకు నూతన దారి చూపిస్తుంది.

ఒగ్గు కథ, తెలంగాణ జానపద కళారూపాల్లో అతి ప్రాచీనమైనది, అతి ప్రతిష్టాత్మకమైనది. ఇది కేవలం ఒక నాట్య-గేయ రూపమే కాక, సామాజిక చైతన్యాన్ని కలిగించే ఒక వేదికగా మారింది. ఈ కళారూపంలోని అభినయ పరమైన అంశాలు, నాట్యశాస్త్ర ప్రమాణాలు, కథన విధానం, సంగీత పరమైన కూర్పు, నటనలోని గంభీరత వంటి అంశాలను డా. రామచందర్ వాసుదేవ్ సింగ్ పరిశీలించారు.

ఈ పరిశోధన ఫలితంగా ఒగ్గు కథను శాస్త్రీయంగా అధ్యయనం చేసి "*ఒగ్గు కథ – అభినయ సమన్వయం*" అనే శాస్త్రీయ గ్రంథాన్ని రచించారు. ఇందులో ఒగ్గు కథలోని పాత్రల రూపకల్పన, ముఖాభినయం, శరీరాభినయం, స్వర ప్రయోగం, సంగీతానుసరణ, వంటి అంశాలను విశ్లేషించారు.

ఇంతవరకు ఒగ్గు కథను ప్రదర్శనా కోణంలో మాత్రమే పరిశీలించేవారు. కానీ, ఇది నాట్యశాస్త్ర పద్ధతులలకు ఎంతవరకు అనుగుణంగా ఉంది?, ఇందులోని గానం, నృత్యం, సంభాషణల ప్రాముఖ్యత ఏమిటి?, ఇది వందల ఏళ్లుగా ఎందుకు ఆదరణ పొందుతూ వస్తోంది? వంటి ప్రశ్నలకు శాస్త్రీయ సమాధానాలు వెతికిన తొలితరం పరిశోధకుల్లో ఆయన ఒకరు.

1.2 డా. శ్రీదేవి (Dr. Sridevi)

డా. శ్రీదేవి గారు కూచిపూడి నృత్యంలో ఎం.ఎ, జానపద కళల (Folk Arts) విభాగంలో పిహెచ్.డి పూర్తి చేసారు. డా. ఆర్ వాసుదేవ సింగ్ గారు రాసిన *ఒగ్గు కథ అభినయ సమన్వయం* అను గ్రంథాన్ని *oggu katha accompanied imitations and expressions* అను పేరుతో ఆంగ్లంలో అనువదించారు. ఈమె అనువాదకురాలుగా,

నర్తకిగా (Dancer), కొరియోగ్రాఫర్ గా (choreographer), పరిశోధకురాలుగాను కృషి చేసారు.

డా. శ్రీదేవి గారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక పరిశోధన పత్రాలు సమర్పించి, భారతీయ నృత్యసంప్రదాయాల ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేశారు. ఈమె రచనలు నాట్యరంగానికి ప్రామాణికమైన ఆధారాలుగా నిలిచాయి. ముఖ్యంగా "*దక్షిణ భారత ఓపెరా థియేటర్ – యక్షగానం" (south indian opera theatre - yakshaganam)* పై ప్రచురించిన గ్రంథం ద్వారా, యక్షగానం అనే ప్రత్యేక కళారూపాన్ని లోతుగా అధ్యయనం చేసి, ఆ కళా ప్రాముఖ్యతను విశదీకరించారు.

అధ్యాయం - 2

2. జానపద కళా రూపాలలో ఒగ్గు కథ - ఆవిర్భావ వికాసం

కళారూపాల ఆవిర్భావానికి, నృత్య, గాన పుట్టుకకు మూలం జానపదం. అందుకే జానపదమే జ్ఞానపథమన్నారు విజ్ఞులు. జానపద కళలు మన దేశ సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. జానపద కళారూపాలు పురాణ గాథలను ఆధారంగా చేసుకుని ఆవిర్భవించాయి. ఈ జానపద కళారూపాలు భక్తిలో భాగంగాను, సంప్రదాయంలో భాగంగాను, వినోదంలో భాగంగాను ప్రదర్శించబడతాయి. అలాంటి కళారూపాల్లో వృత్తి కళాకారులు చెప్పే ఒగ్గు కథ ఒకటి.

2.1 పరిచయం

ఒగ్గు కథ తెలంగాణ ప్రాంతానికి సొంతమైన కళారూపం. ఒగ్గు కథ మౌలిక రూపం కథాగానం. మొదట్లో సంప్రదాయమై కుల హద్దుల్లో మాత్రమే ప్రదర్శించబడేది కాలం గడుస్తున్న కొద్ది కుల హద్దులను దాటి కళారూపంగా వేదికనెక్కింది. ఈ క్రమంలో సంప్రదాయ రూపానికి నేటి రూపానికి కొంత వ్యత్యాసం కనిపిస్తుందని చెప్పవచ్చు. ఇది దాని మౌలిక లక్షణమైన కథాగాన పద్ధతిలోనే ప్రారంభింపబడి అక్కడక్కడ పాత్రలను ఆరోపించుకునే నాటకీయతతో కొనసాగుతుంది. ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా కథనం, నాటకీయత అనే రెండు పద్ధతులతో సాగుతుంది.

2.2 ఒగ్గు పదము అర్థము

ఒగ్గు అంటే శివుని చేతిలోని ఢమరుకం అని అర్థం. ఈ పదం కేవలం తెలంగాణ ప్రాంతంలోనే వినిపిస్తుంది. ఇది అచ్చమైన దేశీపదం. ఒగ్గు అనే పదానికి 'జెగ్గు', 'జగ్గు' అని నామాంతరాలున్నాయి. శివుని చేతిలోని ప్రత్యేక వాయిద్యం ఢమరుకం. మన ప్రాచీన లాక్షణికులు, వైయాకరణులు ఢమరుకం నుంచి మహేశ్వర సూత్రాలు ఉద్భవించాయని

చెప్పారు. అలా మొత్తం అక్షరాల పుట్టుకకి కారణమైన ఢమరుకాన్ని ఒక కళారూపానికి పేరుగా పెట్టి దానికి పూజార్హతని కల్పించిన కళారూపం ఒగ్గు కథాగానం మాత్రమే.

2.3 ఒగ్గు కథ ఆవిర్భావ వికాసం

ఒగ్గుని ఉపయోగిస్తూ కథను చెప్పడం ద్వారా దీనికి ఒగ్గు కథ అనే పేరు వచ్చింది. ఒగ్గు కథ చెప్పే వాళ్ళని ఒగ్గోళ్ళు, బీరోళ్ళు అంటారు. రాయలసీమలో వీరినే గొరవయ్యలు అని పిలుస్తారు. ఎంతో వైవిధ్యం కలిగిన ఒగ్గుకథ గాన కళారూపం ఒక్క తెలంగాణాలోనే కనిపించడం విశేషం. తెలంగాణలో ఒగ్గోళ్లు, బీరోళ్లుగా పిలవబడే ఒగ్గు కథకులు కురుమ కులానికి చెందిన వారు. వీరిలో రెండు తెగలున్నాయి. ఒక తెగ వారిది పత్తి కంకణం, మరొక తెగ వారిది ఉన్ని కంకణం. ఈ రెండు తెగల వారి ఆరాధ్య దైవాలు మల్లన్న, బీరప్ప. వీరు ఇద్దరు శివుని అంశతో జన్మించిన వారు. కురుమల కుల నేపథ్య కథనం ప్రకారం శివుని తొలి చెమట నుండి బీరప్ప, మలి చెమట నుంచి మల్లన్న పుట్టారు. ఈ మల్లన్న కాపు కన్య పద్మావతి, బ్రాహ్మణ కన్య రత్నాంగిని వివాహం చేసుకుంటాడు. వివాహ సమయంలో పద్మావతికి పత్తి కంకణాన్ని, రత్నాంగికి ఉన్ని కంకణాన్ని కట్టాడు. అందువల్ల పద్మావతి సంతానం పత్తి కంకణం వారు అని పిలబడగా, రత్నాంగి సంతానం ఉన్ని కంకణం వారిగా పిలవబడుతున్నారు. పత్తి కంకణం వారు మల్లన్న కథ చెప్పి ఓగ్గోళ్లు కాగా, ఉన్ని కంకణం వారు బీరప్ప కథ చెప్పి బీరోళ్లు అయ్యారు. ఒగ్గు కథ అనే పేరు పూర్వం మల్లన్న కథకే పరిమితంగా ఉండేది కానీ తరువాతి కాలంలో భావసామ్యం వల్ల బీరప్ప కథకి కూడా అదే పేరు స్థిరపడింది.

1.

ఒగ్గు కథ కళాకారులు

ఒగ్గు కథ కుల ఉత్పత్తిని గురించి ఇంకొకవాదం జనంలో ప్రచారంలోవుంది. మల్లన్న భ్రమరాంబను ప్రేమించి పెళ్ళాడాలనుకుంటాడు. ఆమె తల్లిదండ్రులైన సిద్ధమ్మ వరదరాజులు తమను జూదంలో గెలిచినవారికి భ్రమరాంబనిచ్చి పెండ్లి చేస్తామంటారు. మల్లన్న జూదంలో ఆమె తల్లిదండ్రులను ఓడించి భ్రమరాంబను తీసుకువెళ్తాడు. అప్పుడు, వరదరాజులు తన ఏడుగురు కుమారులను పిలిచి, మల్లన్నను యుద్ధంలో ఓడించి, మీ సోదరి భ్రమరాంబను తీసుకురమ్మంటాడు. తండ్రి మాట ప్రకారం మల్లన్న మీదికి యుద్ధానికి వెళ్ళిన ఆమె అన్నలు ఏడుగురిని మల్లన్న తన మంత్రశక్తితో ఏడు కుక్కలుగా మారుతారు అని శపిస్తాడు. వారు భయపడి, మల్లన్నను శరణువేడి శాపవిమోచనం అనుగ్రహించమంటారు. మల్లన్న కరుణించి "నేను ఊరూరా వెలసినప్పుడు మీరు నాకు తలలు 'ఒగ్గి' దాసులై పూజలు చేస్తూ, నా కథ చెబుతూ జీవించమని అంటాడు. వారు అంతకంటే భాగ్యమేముందని శివుని అంశతో పుట్టిన మల్లన్నకు 'ఒగ్గి'న వారైనారు కాబట్టి 'ఒగ్గు'లౌతారు. ఆ ఏడుగురు ఏడు గవ్వలట. మల్లన్న కొలుపులప్పుడు ఆ 'ఏడు గవ్వల

హారాన్ని' ఒగ్గులు తమ మెడలో వేసుకొని పట్నాలు (పటాలు) వేయించుకుంటారు. ఒగ్గులు దాన్నే గవ్వల దర్శనమని అంటారు.

కురుమజాతికి ఆరాధ్యదైవాలైన మల్లన్న, బీరన్న కథాగానాలను ఒగ్గు కథల్లో చెప్తూ అప్పటి నుండి జీవనం గడుపుతూ వస్తున్నారు. శైవక్షేత్రాలైన కొమురెల్లి మల్లన్న, కట్టమల్లన్న, ఐనవోలు మల్లన్న, శ్రీశైలం మల్లన్న ఆలయాల వద్ద పట్నాలు వేసి భక్తుల చేత మొక్కులు చెల్లిస్తారు.

ఒగ్గు కథ సంప్రదాయపరంగా కుల హద్దుల్లోనే చెప్పబడేది. కథ చెప్పే వారికి గ్రామాలు హద్దులుగా ఉంటాయి. ఒకరి హద్దుల్లోకి మరొకరు వచ్చి కథ చెప్పకూడదనే నిబంధనలు కథకులకు ఉంటాయి. కాలం గడిచిన కొద్దీ ఒగ్గు కథలు కుల హద్దులు దాటి ప్రదర్శించడం మొదలైంది. దాంతో గ్రామ సరిహద్దులు కూడా చెరిగిపోయాయి.

2.

బీరప్ప పట్నం వేసిన బీరన్న కళాకారులు

3.

మల్లన్న పట్నం

2.4 ఒగ్గు కథ ప్రదర్శన

ఒగ్గు కథలను మల్లన్న బీరప్ప పండుగ జరిపే సమయంలో, కురుమ కులానికి చెందిన వారి వివాహ సందర్భాల్లో, వారి కులస్తులు చనిపోయిన సందర్భాల్లో, పుణ్యకార్యం చేస్తున్నాం అని భావించే వారు చెప్పమన్నప్పుడు చెప్తారు. ఒగ్గు కథలో నలుగురు అయినా తప్పనిసరిగా ఉండాలి. ఇద్దరు ప్రధాన కథకులుగా ఉంటే మిగితా ఇద్దరూ వంత పాడుతూ తాళం, డోలు వాయిస్తూ ఉంటారు. అప్పుడప్పుడు వీరు కథలో అదనపు

పాత్రలుగా మారి తిరిగి వాద్యకారులుగా వెళ్తారు. ఈ ఒగ్గు కథని కేవలం పురుషులు మాత్రమే ప్రదర్శిస్తారు. స్త్రీలకి ఇందులో ప్రదర్శించే అవకాశం లేదు. స్త్రీ పాత్రలను కూడ పురుషులే స్త్రీ వేషం ధరించి ప్రదర్శిస్తారు.

ఒగ్గు కథ ప్రదర్శిస్తున్న కళాకారులు:-

4.

అధ్యాయం - 3

3. అనువాదం - భాషాంశాలు - తులనాత్మక పరిశీలన

ఈ అధ్యయనంలో డా. వాసుదేవ్ సింగ్ గారు రాసిన *ఒగ్గు కథ అభినయ సమన్వయం* అనే గ్రంథాన్ని, డా. శ్రీదేవి గారు ఆంగ్లంలో అనువదించిన *Oggu katha accompanied imitations and expressions* అను గ్రంథంతో తులనాత్మకంగా పరిశీలించి అనువాదంలో ఎదుర్కొనే బాషా సమస్యలు తెలియచేయడం జరిగింది.

శ్రీదేవి గారు తెలుగు గ్రంథాన్ని ఆంగ్లంలోకి అనువదించగా ఎన్నో బాషా సమస్యలు ఆవిడ అనువాద గ్రంథంలో కనిపిస్తున్నాయి. భాషా నిర్మాణ పరంగానూ, సంస్కృతి పరంగానూ ఇంగ్లీషు తెలుగు కంటె భిన్నమైంది కావడం వల్ల తెలుగు నుండి ఇంగ్లీషులోకి అనువదించడం కష్టమవుతుంది. అనువాదం అనేది విద్యుత్ ప్రసారం లాంటిది. విద్యుత్తును ఎంత ఎక్కువ దూరం ప్రసారం చేస్తే అంత ఎక్కువ విద్యుత్తు నష్టం జరుగుతుంది. అలాగే, అనువాదం కూడా ఎంత దూరపు భాషలోకి అనువాదం చేస్తే అంత ఎక్కువ అర్థ నష్టం జరుగుతుంది. తెలుగు నుండి తమిళంలోకి గానీ, ఇతర ద్రావిడ భాషల్లోకి గానీ ఎక్కువ అర్థ నష్టం లేకుండా అనువదించవచ్చు. ఉత్తర భారత భాషల్లోకి కూడా ఎక్కువ అర్థ నష్టం వాటిల్లకుండా అనువదించవచ్చు. కానీ తెలుగు నుండి సప్త సముద్రాలకు అవతల ఉన్న ఇంగ్లీషులోకి అనువదించడం కష్టం. అనువదిస్తే ఎక్కువ అర్థ నష్టం జరుగుతుంది అంటారు రంగారావు. (Ranga Rao 1995: 263).

భాషల అభివృద్ధి స్థాయిని బట్టి చూస్తే తెలుగు కంటె ఇంగ్లీషు భాష బాగా అభివృద్ధి చెందిన భాష. "అనువాదమనేది ఒక పాత్రలోని ద్రవాన్ని మరో పాత్రలోకి పోయడం వంటిది. వెడల్పు మూతి కలిగిన పాత్రలోని ద్రవాన్ని సన్నని మూతి కలిగిన పాత్రలోకి ఒంపడం కష్టం. చాలా భాగం ద్రవం చిల్లి కిందపోతుంది. అదే సన్నని మూతి కలిగిన పాత్రలోని ద్రవాన్ని ఏమాత్రం కింద పోకుండా వెడల్పు మూతి కలిగిన పాత్రలోకి సులభంగా

ఒంపవచ్చు. ఇలాగే, బాగా అభివృద్ధి చెందిన భాషనుండి అవికసిత భాషలోకి అనువదించడం కష్టం. ఎక్కువ అర్థనష్టం జరుగుతుంది. కానీ అవికసిత భాషనుండి బాగా అభివృద్ధి చెందిన భాషలోకి అనువదించడం సులభం అంటారు ఎన్. ఇ. విశ్వనాథ్ అయ్యర్ (1998: 30). ఈయన చెప్పిన పోలికను బట్టి తెలుగు నుండి ఇంగ్లీషు, భాషలోకి అనువదించడం తేలిక అనిపిస్తుంది. కానీ, నిజానికి అంత తేలిక ఏం కాదు. ఎంత వికసిత భాషలోనైనా అవికసిత భాషలోని చాలా పదాలకు సమానార్థకాలు ఉండవు. ఇంగ్లీషు ఎంత వికసిత భాష అయినా తెలుగులోని చాలా పదాలకు ఆ భాషలో సమానార్థకాలు లేకపోవడం మనం గమనించవచ్చు. అంతేకాకుండా, ఒక భాషలోని ఒక పదానికి మరో భాషలో ఎన్ని ఎక్కువ సమానార్థకాలు ఉంటే ఆ భాషలోకి అనువదించడం అంత ఎక్కువ కష్టమవుతుంది. ఎందుకంటే, ఆ సమానార్థకాల్లో ఏ పదం ఏ సందర్భంలో వస్తుందో తెలుసుకోవడం కష్టం కాబట్టి, ఉదాహరణకు, తెలుగులోని 'చాలా' much, more, most, many, lot of, very, quite, pretty, too, so అనే విశేషణాలు సమానార్థకాలుగా వస్తాయి. వీటిలో ఏ పదాన్ని ఎప్పుడు వాడాలో బాగా తెలిసి వుంటే తప్ప సరిగ్గా అనువదించలేం.

3.1 నామవాచకాలు

తెలుగు భాషా సంపదలో నామవాచకాలకు కీలక స్థానం ఉంది. ఇవి భాషలో ప్రాధమిక నిర్మాణ బంధాలుగా వ్యవహరిస్తూ వ్యక్తులు, ప్రదేశాలు, వస్తువులు, భావనలు మొదలైన వాటిని సూచించేందుకు ఉపయోగించబడతాయి. అటువంటి నామవాచకాలను అనువాదకురాలు అయినా డా. శ్రీదేవి గారు కొన్నింటిని అనువాదంలో వదిలివేశారు మూలంలో లేని మరికొన్ని నామాలను అనువాద గ్రంథంలో అదనంగా చేర్చారు. మూల గ్రంథంలోని కొన్ని నామాలను పాక్షికానువాదం చేసారు.

3.1.1 వదిలివేయబడిన నామవాచకాలు

1. శృతి వాద్య కథాగానాలు – Pitch oriented *(పేజీ నెం.11వాసుదేవ్, శ్రీదేవి)*

- వాద్య, కథాగానాలు అన్న నామవాచకాలను అనువాదకురాలు వదిలిపేశారు. దాని వల్ల మూల గ్రంథంలోని అర్థాన్ని అనువాద గ్రంథం కోల్పోయే ప్రమాదం ఉంది.

2. నాంది పద్యంలో 8,12,18,20 పదాలు ఉంటాయి – These rhymes may be 8,12,18,20 *(పేజి నెం.23 శ్రీదేవి, 24 వాసుదేవ్)*

- నాంది అనే నామవాచకం అనువాదంలో తొలగింపబడింది. ఇలా నాంది అను నామవాచకాన్ని అనువదించకుండా వదిలిపేయడం వలన అనువాద గ్రంథంలో అర్ధభంగం కలగడానికి అవకాశం ఉంది.

3. వాగ్రూప నాంది మరియు ప్రస్తావన – Verbal based naandi *(పేజీ నెం.24 వాసుదేవ్, శ్రీదేవి)*

- ప్రస్తావన అను నామవాచకాన్ని అనువాదకురాలు అనువదించకుండా వదిలిపేశారు. ఇలా వదిలిపేయడం వలన మూల గ్రంథ సంపూర్ణ అర్థాన్ని అనువాద గ్రంథం అందించలేకపోవచ్చు.

4. ఒగ్గు డోలు – Oggu (damaroo) *(పేజీ నెం. 24 శ్రీదేవి, వాసుదేవ్)*

- మూలంలో ఉన్న డోలు అను నామవాచకాన్ని అనువాదకురాలు వదిలిపేశారు. ఇది ఒగ్గు కథకులు ఉపయోగించే వాయిద్యం దీనికి అనువాద గ్రంథ భాష అయినా ఆంగ్లంలో సమానార్థకం లేకపోవడం వల్ల అనువాదకురాలు Oggu అని మాత్రమే అనువదించి బ్రాకెట్ లో Damaroo అని తెలియచేశారు.

5. బ్రహ్మ దేవుని – Brahma *(పేజీ నెం. 45 వాసుదేవ్, 47 శ్రీదేవి)*

- మూలంలో ఉన్న దేవుని అను నామవాచకాన్ని అనువాదంలో వదిలివేసి కేవలం brahma (బ్రహ్మ) ani మాత్రమే అనువదించారు. ఈ కారణంగా బ్రహ్మ అనేది ఒక వ్యక్తి నామం అని అనువాద పాఠకులకి స్పురించవచ్చు. ఎందుకంటే తెలుగు ప్రాంతపు సంస్కృతి, ఆచారం, సాంప్రదాయాలకి తెలుగేతర వారి ఆచారాలకి ఎంతో భేదం ఉంది కావున కేవలం బ్రహ్మ అని అనువదించడం ద్వారా మూలంలోని అర్థాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది.

6. భరతముని – Bharata *(పేజీ నెం. 45 వాసుదేవ్, 47 శ్రీదేవి)*

- భరతముని అను నామంలోని ముని అను పదాన్ని ఆంగ్లంలో సమానార్థకం లేకపోవడం వల్ల అనువాదకురాలు అనువదించకుండా వదిలివేశారు.

7. కత్తిని ఊత కర్రగా – Hand stick *(పేజీ నెం. 50 వాసుదేవ్, 54 శ్రీదేవి)*

- మూలంలో కత్తిని కర్రగా మార్చుకున్నారు అనే విషయం ఉంది కానీ అనువాద గ్రంథంలో కేవలం Hand stick (చేతి కర్ర) అని అనువదించారు. కత్తిని కర్రగా మార్చుకున్నారు అనే అర్థాన్ని అనువాద గ్రంథం కోల్పోయింది

8. అర్థచంద్రుని ఆకారమున – Ardhachandra *(పేజీ నెం.52 వాసుదేవ్, 56 శ్రీదేవి)*

- అర్థచంద్రుని ఆకారమున అను నామాన్ని Ardhachandra అని అనువదించారు దీని వల్ల అర్థచంద్ర అనేది ఆకారం(Shape) అనే విషయం తెలుగేతర పాఠకులకి అర్థం కాకపోవచ్చు.

9. అంజలి హస్తం – Anjali (coupled hand gestures of prayer or joined palms) *(పేజీ నెం.56 వాసుదేవ్, 60 శ్రీదేవి)*

- అంజలి హస్తం అను నామంలో హస్తం వదిలివేసి Anjali అని అనువదించి బ్రాకెట్ లో coupled hand gestures of prayer or joined palms అని మూలంలోని అంజలి హస్తం అను నామానికి అర్థాన్ని వివరించారు

10. డోలా హస్తం – Dola (Hand gestures of swing) *(పేజీ నెం.57 వాసుదేవ్, 61 శ్రీదేవి)*

- డోలా హస్తం అను నామంలో హస్తం వదిలివేసి Dola అని అనువదించి బ్రాకెట్ లో Hand gestures of swing అని మూలంలోని డోలా హస్తం అను నామానికి అర్థాన్ని వివరించారు

11. కంపిత శిరస్సు – Kampita *(పేజీ నెం.59 వాసుదేవ్, 63 శ్రీదేవి)*

- కంపిత శిరస్సు అను నామంలో శిరస్సు వదిలివేసి kampita అని మాత్రమే అనువదించారు. ఒకవేళ ఆంగ్లంలో సమానార్ధకం లేకపోతే అంజలి హస్తం, డోలా హస్తం అను నామాలకు అర్థం వివరించినట్టు కంపిత శిరస్సు అర్థాన్ని కూడా తెలియచేయాల్సింది.

12. ధుత శిరస్సు – Dhuta *(పేజీ నెం. 59 వాసుదేవ్, 63 శ్రీదేవి)*

- ధుత శిరస్సు అను నామంలో శిరస్సు వదిలివేసి Dhuta అని మాత్రమే అనువదించారు. ఒకవేళ ఆంగ్లంలో సమానార్ధకం లేకపోతే అంజలి హస్తం, డోలా హస్తం అను నామాలకు అర్థం వివరించినట్టు ధుత శిరస్సు అర్థాన్ని కూడా తెలియచేయాల్సింది.

13. పరివాహిత శిరస్సు – Parivahita *(పేజీ నెం.60 వాసుదేవ్, 64శ్రీదేవి)*

- పరివాహిత శిరస్సు అను నామంలో శిరస్సు వదిలివేసి Parivahita అని మాత్రమే అనువదించారు. ఒకవేళ ఆంగ్లంలో సమానార్థకం లేకపోతే అంజలి హస్తం, డోలా హస్తం అను నామాలకు అర్థం వివరించినట్టు పరివాహిత శిరస్సు అర్థాన్ని కూడా తెలియచేయాల్సింది.

14. ఆధూత శిరస్సు – Adhoota *(పేజీ నెం. 60 వాసుదేవ్, 64 శ్రీదేవి)*

- ఆధూత శిరస్సు అను నామంలో శిరస్సు వదిలివేసి Adhoota అని మాత్రమే అనువదించారు. ఒకవేళ ఆంగ్లంలో సమానార్థకం లేకపోతే అంజలి హస్తం, డోలా హస్తం అను నామాలకు అర్థం వివరించినట్టు ఆధూత శిరస్సు అర్థాన్ని కూడా తెలియచేయాల్సింది.

3.1.2 అదనంగా చేర్చబడిన నామవాచకాలు

మూల గ్రంథంలో లేని నామవాచకాలు అనువాద గ్రంథంలో అదనంగా చేర్చబడ్డాయి.

1. గాన సంగీతం – Vocal folk music *(పేజీ నెం.5 వాసుదేవ్ & శ్రీదేవి)*
2. వాద్య సంగీతం – Instrumental folk music *(పేజీ నెం. 5 వాసుదేవ్ & శ్రీదేవి)*
3. గేయ గానం – Folk song *(పేజీ నెం. 5 వాసుదేవ్ & శ్రీదేవి)*
4. కథా గానం – Folk Narrative *(పేజీ నెం. 5 వాసుదేవ్ & శ్రీదేవి)*
    - పై నాలుగింటిలో మూల గ్రంథంలో లేని Folk (జానపద) అను నామవాచకాన్ని అనువాద గ్రంథంలో అదనంగా చేర్చారు. దీని వల్ల మూల గ్రంథంలోని అర్థాన్ని అనువాద గ్రంథం కోల్పోవచ్చు.

5. శివుని – Of lord shiva *(పేజీ నెం. 18 వాసుదేవ్ & శ్రీదేవి)*

- మూల గ్రంథంలో లేని Lord(దేవుడు), Goddess (దేవత) అను నామవాచకాలను అనువాద గ్రంథంలో అదనంగా చేర్చారు.

6. గంగ – Goddess River Ganga *(పేజీ నెం. 44 వాసుదేవ్, 46 శ్రీదేవి)*

- మూల గ్రంథంలో లేని Goddess (దేవత), River (నది) అను నామవాచకాలను అనువాద గ్రంథంలో అదనంగా చేర్చారు

7. శివ పార్వతులు – Lord shiva Goddess parvati *(పేజీ నెం. 48 వాసుదేవ్, 50 శ్రీదేవి)*

- మూల గ్రంథంలో లేని Lord(దేవుడు), Goddess (దేవత) అను నామవాచకాలను అనువాద గ్రంథంలో అదనంగా చేర్చారు.

8. బీరప్ప – Beerappa character *(పేజీ నెం. 48 వాసుదేవ్, 51 శ్రీదేవి)*

- మూల గ్రంథంలో లేని Character (పాత్ర) అనునామవాచకాన్నిఅనువాద గ్రంథంలో అదనంగా చేర్చారు

9. కంచుకీయుల – Kanchukeeya, Vidhushaka *(పేజీ నెం. 49 వాసుదేవ్, 53 శ్రీదేవి)*

- మూల గ్రంథంలో లేని విదూషక (Vidhushaka) అను నామవాచకాన్ని అనువాద గ్రంథంలో అదనంగా చేర్చారు

10. ఆటంకం ఏర్పడినపుడు – Obstructed by river ganga *(పేజీ నెం. 73 వాసుదేవ్, 79 శ్రీదేవి)*

- మూల గ్రంథంలో లేని River Ganga(గంగ నది) అను నామవాచకాన్ని అనువాద గ్రంథంలో అదనంగా చేర్చారు. మూల గ్రంథంలో ఆటంకం ఏర్పడింది అని మాత్రమే ఉంది కానీ అనువాద గ్రంథంలో ఆటంకం ఎవరి వల్ల ఏర్పడింది అన్న విషయాన్ని అదనంగా చేర్చారు.

11. వాచికరూపమైన సామాన్యాభినయం 12 విధాలు. ఆలాపం, ప్రలాపం, విలాపం, అనులాపం, సంలాపం, సందేశం. – Alaapa or address, pralaapa or pattle, vilapa or lamentation, anulaapa or repetition, sampalaapa or dialogue, alaapa or alteration of words, sandesa or message, atidesha or agreement, nirdesa or indication, vyapadesa or pretext, upadesa or instruction and apadesa or quotation. *(పేజీ నెం. 74 వాసుదేవ్, 80 శ్రీదేవి)*

- మూలంలో వాచికరూపమైన సామాన్యాభినయం 12 విధాలు అని చెప్పి కేవలం ఆరు విధాల నామాలు మాత్రమే చెప్పారు కానీ అనువాద గ్రంథంలో 12 విధాల సామాన్యాభినయ నామాలను తెలియచేశారు. మూలంలో లేని అంశాలను అనువాదకురాలు అదనంగా చేర్చారు.

3.1.3 నామవాచకాలు – పాక్షికానువాదం, ఆదానం

1. బహు – Three *(పేజీ నెం. 13 వాసుదేవ్, 14 శ్రీదేవి)*

- మూలంలో బహు అనే నామవాచకాన్ని అనువాదకురాలు Three (మూడు) అని అనువదించారు. కాని బహు(Many) అన్న పదానికి three

అని అనువాదం చేయడం వల్ల తెలుగేతర పాఠకులకి అర్థ భంగం కలుగుతుంది.

2. నాంది – Naandi *(పేజీ నెం. 23 వాసుదేవ్, 22 శ్రీదేవి)*

- మూలంలోని నాంది అనే పదాన్ని అనువాదకురాలు Naandi అని యథాతథంగా అనువదించారు. ఇలా యథాతథంగా అనువదించినప్పుడు నాంది అంటే ఏంటి అన్న విషయాన్ని తెలుగేతర పాఠకులకి తెలిసేలా అర్థం చెప్పాలి.

3. ప్రస్తావన – Prasthavana *(పేజీ నెం. 23 వాసుదేవ్, 22 శ్రీదేవి)*

- మూలంలోని ప్రస్తావన అనే పదాన్ని అనువాదకురాలు Prasthavana అని యథాతథంగా అనువదించారు. ఇలా యథాతథంగా అనువదించినప్పుడు ప్రస్తావన అంటే ఏంటి అన్న విషయాన్ని తెలుగేతర పాఠకులకి తెలిసేలా అర్థం చెప్పాలి.

4. కురుమ – Kuruma *(పేజీ నెం. 39 వాసుదేవ్, 41 శ్రీదేవి)*

- మూలంలోని కురుమ అనే పదాన్ని అనువాదకురాలు Kuruma అని యథాతథంగా అనువదించారు. ఇలా యథాతథంగా అనువదించినప్పుడు కురుమ అంటే ఏంటి అన్న విషయాన్ని తెలుగేతర పాఠకులకి తెలిసేలా అర్థం చెప్పాలి. ఎందుకంటే తెలుగు ప్రాంత ఆచార వ్యవహారాలు తెలియని వారికి కురుమ అంటే ఏంటి అనే విషయం తెలియక అర్థ భంగం కలుగుతుంది.

5. దరువు – Daruvu *(పేజీ నెం. 66 వాసుదేవ్, 71 శ్రీదేవి)*

- మూలంలోని దరువు అనే పదాన్ని అనువాదకురాలు Daruvu అని యథాతథంగా అనువదించారు. ఇలా యథాతథంగా అనువదించినప్పుడు దరువు అంటే ఏంటి అన్న విషయాన్ని తెలుగేతర పాఠకులకి తెలిసేలా అర్థం చెప్పాలి.

6. వాక్యాలు – Words *(పేజీ నెం. 76 వాసుదేవ్, 83 శ్రీదేవి)*

- మూలంలోని వాక్యాలు అన్న పదాన్ని అనువాదకురాలు Words (పదాలు) ani అనువదించారు. కాని వాక్యానికి పదానికి చాలా భేదం ఉంది ఇలా మూల గ్రంథానికి అనువాద గ్రంథానికి అర్థం సరిపోకపోతే తెలుగేతర పాఠకులకి సరైన అర్థం తెలుసుకోలేరు. వాక్యాలు అంటే sentences అని అనువదిస్తే సరిగ్గా సరిపోతుంది.

7. తమ్ముడా బీరప్ప – Oh brother Beerappa *(పేజీ నెం. 82 వాసుదేవ్, 89 శ్రీదేవి)*

- ఇక్కడ తమ్ముడా అనే పదాన్ని Brother అని అనువదించారు తమ్ముడు అంటే వయసులో చిన్న అనే విషయం తెలుగు పాఠకులకి తెలుస్తుంది కాని Brother అనే పదం వయస్సులో చిన్నా పెద్ద అనే తేడాని వ్యక్తపరచట్లేదు. కాబట్టి తెలుగేతర పాఠకులకి చేరే అర్థంలో మార్పు కలుగుతుంది. Younger brother అని వాడితే అర్థం సరిపోతుంది.

8. మేనమరదల్లారా – Oh cousins *(పేజీ నెం. 83 వాసుదేవ్, 90 శ్రీదేవి)*

- Cousins అనే పదానికి అక్క, చెల్లి, తమ్ముడు, అన్న, బావ, బావమరిది, మరదలు, వదిన అను అర్థాలు అన్ని వస్తాయి. ఇక్కడ మేనమరదల్లారా అనే పదాన్ని Oh cousins అని అనువదించడం వల్ల Cousin అంటే ఏ

అర్థాన్ని స్వీకరించాలో తెలుగేతర పాఠకులకి తెలియదు కాబట్టి ఈ పాక్షికానువాదం వల్ల మూల గ్రంథ అర్థం చెడిపోతుంది. మేన అంటే Maternal అని, మరదలు అంటే younger sister in law అని, అనువదిస్తే కొంతమేరకు మూల గ్రంథ అర్థాన్ని అనువాద గ్రంథంలో నిలుపవచ్చు.

9. మేనరిక వివాహం – Marrying cousins *(పేజీ నెం. 95 వాసుదేవ్, 105 శ్రీదేవి)*

- మేనరిక వివాహం అనే పదానికి Marrying cousins అను పదం సమానార్థకంగా సరిపోదు. మూల గ్రంథ అర్థం అనువాద గ్రంథం కోల్పోతుంది. మేనరిక అంటే Maternal అని వివాహం అంటే marriage అని అనువదిస్తే సరిపోతుంది

10. మేనమామ బిడ్డ – Cousin *(పేజీ నెం. 96 వాసుదేవ్, 105 శ్రీదేవి)*

- మేనమామ బిడ్డ అనే పదానికి Cousin అను పదం సమానార్థకంగా సరిపోదు. మూల గ్రంథ అర్థం అనువాద గ్రంథం కోల్పోతుంది. మేనమామ అంటే Maternal Uncle అని బిడ్డ అంటే daughter అని అనువదిస్తే సరిగ్గా ఉంటుంది

11. మేనమామ బిడ్డలు – Maternal cousins *(పేజీ నెం. 96 వాసుదేవ్, 106 శ్రీదేవి)*

- మేనమామ బిడ్డలు అనే పదానికి Maternal Cousins అను పదం సమానార్థకంగా సరిపోదు. మూల గ్రంథ అర్థం అనువాద గ్రంథం కోల్పోతుంది. మేనమామ అంటే Maternal Uncle అని బిడ్డలు అంటే daughters అని అనువదిస్తే సరిగ్గా ఉంటుంది. Maternal Cousins కూడా కొంతమేరకు సరైన అర్థాన్ని అందిస్తుంది .

12. మేనకోడళ్ళు – Cousins *(పేజీ నెం. 97 వాసుదేవ్, 107 శ్రీదేవి)*

- మేనకోడళ్ళు అనే పదానికి Cousins అను పదం సమానార్థకంగా సరిపోదు. మూల గ్రంథ అర్థం అనువాద గ్రంథం కోల్పోతుంది. మేన అంటే Maternal అని కోడళ్ళు అంటే Daughter in law అని అనువదిస్తే సరిగ్గా సరిపోతుంది.

13. మాణిక్యం – Diamond *(పేజీ నెం. 97 వాసుదేవ్, 108 శ్రీదేవి)*

- మాణిక్యం అనే పదానికి Diamond అను పదం సమానార్థకంగా సరిపోదు. మూల గ్రంథ అర్థం అనువాద గ్రంథం కోల్పోతుంది. Diamond అంటే వజ్రం అనే అర్థం స్ఫురిస్తుంది కానీ మాణిక్యం అంటే వేరు వజ్రం అంటే వేరు. మాణిక్యం అంటే Ruby అను పదం మూల గ్రంథానికి అర్థభంగం కలిగించకుండా ఉంటుంది.

14. మేనమామ బిడ్డ – Uncles Daughter *(పేజీ నెం. 106 వాసుదేవ్, 119 శ్రీదేవి)*

- మేనమామ బిడ్డ అనే పదానికి ఇదే పుస్తకంలో Cousin అని అనువదించారు (పేజీ నెం. 96 వాసుదేవ్, 105 శ్రీదేవి). మళ్ళీ ఇక్కడ Uncles Daughter అని అనువదించారు. అనువాదకురాలు ఒక్కో దగ్గర ఒక్కోలా అనువదిస్తే అనువాద గ్రంథ పాఠకులకి అర్థం స్ఫురించక పోగా తెలుగేతర పాఠకులలో ఒక సందిగ్ధత నెలకొల్పిన వారు అవుతారు. కాబట్టి ఒక పదానికి ఒక సరియైన అర్థాన్ని మాత్రమే అనువదించాలి.

15. సంప్రదాయ నేపథ్యం – Traditional trend *(పేజీ నెం. 116 వాసుదేవ్, 131 శ్రీదేవి)*

- సంప్రదాయ నేపథ్యం అనే పదానికి Traditional Trend అను పదం సమానార్థకంగా సరిపోదు. మూల గ్రంథ అర్థం అనువాద గ్రంథం కోల్పోతుంది. సంప్రదాయ అంటే traditional అను పదం కొంతమేరకు సరిపోతుంది కానీ నేపథ్యం అను పదానికి trend అను పదం సరిపోదు. నేపథ్యం అను దానికి Background అను పదం సమానార్థకంగా వాడచ్చు.

16.ఆకర్షణ – New fashion trends (పేజీ నెం. 116 వాసుదేవ్, 131 శ్రీదేవి)

- ఆకర్షణ అనే పదానికి New fashion trends అను పదం సమానార్థకంగా సరిపోదు. మూల గ్రంథ అర్థం అనువాద గ్రంథం కోల్పోతుంది. ఆకర్షణ అను పదానికి New fashion trends అను పదం సమానార్థకంగా సరిపోదు. ఆకర్షణ అంటే attraction లేదా attracting అను పదం సమానార్థకంగా వాడచ్చు.

3.1.4 సర్వనామాలుగా మార్చబడిన నామవాచకాలు

1. నాంది పద్యంలో – These rhymes *(పేజీ నెం. 24 వాసుదేవ్, 23 శ్రీదేవి)*

- నాంది అను నామవచకాన్ని అనువాదంలో నామంగా కాకుండా These (ఇవి) అను సర్వనామంగా వాడారు. నాంది అనేది ఏకవచనం ఒకవేళ సర్వనామముగా మార్చిన కూడా this (ఇది, దీని) అని వాడితే అర్థ భంగం కొంత కలుగకుండా ఉంటుంది.

2. కథకుడికి – His *(పేజీ నెం. 53 వాసుదేవ్, 57 శ్రీదేవి)*

- కథకుడికి అను నామాన్ని His అను సర్వనామముగా అనువాదకురాలు మార్చారు. అక్కడ సర్వనామముగా మార్చాల్సిన అవసరం లేదు కథకుడు అంటే Narrator అనే నామముగా మార్చవచ్చు.

3. నరభూపతి కుమార్తె – His Cousin *(పేజీ నెం. 59 వాసుదేవ్, 63 శ్రీదేవి)*

- మూలంలోని నరభూపతి అనే పేరుని అనువాద గ్రంథంలో పేరుగా కాకుండా సర్వనామముగా అనువదించారు. దీని వల్ల పాఠకులకి సంపూర్ణ అర్థం అవగతం కాకపోవచ్చు.

4. మేనమామ కుమార్తె – His cousin *(పేజీ నెం. 60 వాసుదేవ్, 64 శ్రీదేవి)*

- మేనమామ అంటే Maternal Uncle అనే సమానర్థకం ఉంది. అయినా కూడా నామానికి బదులుగా His అనే సర్వనామాన్ని వాడారు. Maternal uncle అనే నామాన్ని వాడితే సరిగ్గా ఉంటుంది.

3.2 సర్వనామాలు

సర్వనామం అనేది నామవాచకానికి బదులుగా ఉపయోగించే పదం. ఇది వాక్యంలో పదాల పునరావృతిని తగ్గించి, వాక్యం స్పష్టంగా ఉండేలా చేస్తుంది. తెలుగు మరియు ఇంగ్లీష్ భాషలలో సర్వనామాల వాడకంలో తేడాలు ఉండటం వల్ల అనువాదంలో ఇది ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. ఈ పరిశోధనలో మూల గ్రంథంలోని సర్వనామాలు పొందిన మార్పులు కొన్ని పరిశీలించడం జరిగింది.

3.2.1 వదిలివేయబడిన సర్వనామాలు

1. ఈ – Above said *(పేజీ నెం. 43 వాసుదేవ్, 45 శ్రీదేవి)*

- ఈ అంటే This అను సర్వనామాన్ని సమానార్థకంగా వాడచ్చు కానీ above said (పైన చెప్పిన) అని అనువదించారు. దీని వల్ల మూల గ్రంథానికి అనువాద గ్రంథానికి మధ్య కొంత అర్థ భేదం కలుగుతుంది.

3.2.2 అదనంగా చేర్చబడిన సర్వనామాలు

1. బీరప్ప గొర్రెల మందను కాస్తూ – Beerappa is herding his sheep *(పేజీ నెం. 40 వాసుదేవ్, 47 శ్రీదేవి)*

    - ఇక్కడ మూలంలో లేని His(అతని) అనే సర్వనామాన్ని అదనంగా చేర్చారు.

2. ఈ శిరోభేదాన్ని గమనించవచ్చు – We find this head movement *(పేజీ నెం. 60 వాసుదేవ్, 64 శ్రీదేవి)*

    - మూలంలో లేని We అనే సర్వనామాన్ని అనువాదకురాలు అదనంగా చేర్చారు

3. …… – We *(పేజీ నెం. 78 వాసుదేవ్, 86 శ్రీదేవి)*

    - మూలంలో లేని We అనే సర్వనామాన్ని అనువాదకురాలు అదనంగా చేర్చారు. ఆంగ్లంలో సార్వనామిక అన్వయం లేకపోవడం వల్ల ఇలా మూలంలో లేని సర్వనామం అనువాదంలో కనిపిస్తుంది.

3.2.3 సర్వనామాలు – పాక్షికానువాదం

1. వీనిలో – In them *(పేజీ నెం. 50 వాసుదేవ్, 54 శ్రీదేవి)*

- వీనిలో అంటే In these అను సర్వనామం సరిగ్గా సరిపోతుంది. Them అనే సర్వనామం మనుషులకి మాత్రమే వాడాలి.

2. వీటిని – them *(పేజీ నెం. 117 వాసుదేవ్, 133 శ్రీదేవి)*

- వీటిని అంటే These అనే సర్వనామం సమానార్థకంగా వాడచ్చు. Them అనే సర్వనామం మనుషులకి మాత్రమే వాడాలి.

3.3 విశేషణం

విశేషణం అనేది నామవాచకం లేదా సర్వనామానికి సంబంధించిన గుణాలను, లక్షణాలను వివరించే పదం. అంటే, ఒక వస్తువు లేదా వ్యక్తి ఎలా ఉందో, ఎలాంటి లక్షణాలు కలిగి ఉందో చెప్పే పదమే విశేషణం. ఉదాహరణకి, "చక్కని పుష్పం" అనే వాక్యంలో "చక్కని" అనే పదం పుష్పం అనే నామవాచకాన్ని వివరించుతోంది. కనుక ఇది విశేషణం.
తెలుగు మరియు ఇంగ్లీష్ భాషలలో విశేషణాల వాడకంలో కొన్ని ముఖ్యమైన తేడాలు కనిపిస్తాయి. ఉదాహరణకు, ఇంగ్లీష్‌లో విశేషణం సాధారణంగా నామవాచకానికి ముందు వస్తుంది ("beautiful flower"), అయితే తెలుగులో కొన్ని సందర్భాలలో తరువాత కూడా రావచ్చు ("పుష్పం చక్కగా ఉంది").
ఈ విధమైన భిన్నతలు అనువాద ప్రక్రియలో ప్రత్యేక శ్రద్ధ అవసరమైన అంశంగా మారతాయి. విశేషణం వాక్య నిర్మాణానికి స్పష్టతను, అందాన్ని తీసుకొస్తుంది. అందుచేత, అనువాదంలో దీనిని సరైన అర్థం ప్రకారం మార్చడం చాలా అవసరం. అనువదించేటప్పుడు నామవాచకాల లింగ, వచనాలు కచ్చితంగా తెలిసివుండడం అవసరం. నామవాచకాల లింగ, వచనాలు తెలియకపోతే ముఖ్యంగా విశేషణాల లింగం తెలియకపోతే విశేషణాల అనువాదంలో పొరపాట్లు జరిగే అవకాశం ఉంది. ఒక భాషలోనే వివిధ నామవాచకాలతో కలిసి వచ్చే ఒకే విశ్లేషణానికి వేరు వేరు అర్థాలుంటాయి(బాణాల భుజంగరెడ్డి 2023). ప్రముఖ భాషా శాస్త్రవేత్త రామారావు గారు అన్నట్లు “ఒక్కోసారి మాటలకు విడివిడిగా

నిశ్చితమైన నిఘంట్వర్థాలున్నప్పటికీ సంయోజనలో నిశ్చితత్వం కుదురదు"(చేకూరి రామారావు 2000). ఈ విశేషణాలను ఒక భాషనుంచి మరో భాషలోకి అనువదించేటప్పుడు సందర్భాన్ని బట్టి అర్థాన్ని నిర్ణయించుకొని అనువదిస్తే బాగుంటుందిగాని శబ్దానువాదం చేస్తే సహజంగా ఉండదు.ఈ పరిశోధనలో మూల గ్రంథంలోని విశేషణాలు పొందిన మార్పులు కొన్ని పరిశీలించడం జరిగింది.

3.3.1 వదిలేయబడిన విశేషణాలు

1. మధుర గానం – Song sung *(పేజీ నెం. 6 వాసుదేవ్, 7 శ్రీదేవి)*

   - మధుర అనేది విశేషణం. గానం ఎలా ఉందో తెలియచేస్తుంది. ఆంగ్లంలో Song Sung(పాడిన పాట) అని అనువదించి విశేషణాన్ని ప్రయోగించకుండా వదిలిపేశారు.

2. రసమాధుర్య జానపద గేయ సాహిత్యం – Folk Songs *(పేజీ నెం. వాసుదేవ్, 54 శ్రీదేవి)*

   - రసమాధుర్య అనేది జానపద గేయ సాహిత్యం గురించి తెలిపే విశేషణం. కానీ అనువాద గ్రంథంలో రసమాధుర్య అనే విశేషణాన్ని అనువాదకురాలు వదిలేశారు.

3.4 క్రియ

తెలుగులో కర్త పురుష, లింగ, వచనాలను బట్టి క్రియారూపాలు వేరు వేరుగా ఉంటాయి. ఆంగ్లంలో ఒక్క వర్తమానకాల ప్రథమ పురుష ఏకవచన క్రియా రూపం తప్ప మిగిలిన క్రియలన్నీ కర్త ఏ పురుష, లింగ, వచనాల్లో ఉన్నా ఒకే రూపంతో ఉంటాయి. అయితే ఆంగ్లంలోని కాలబోధ (Tense) లో ఉన్న సూక్ష్మ భేదాలు ఆంగ్లంలోకి అనువదించడాన్ని క్లిష్టం చేస్తాయి. అందుకే ఆంగ్లంలోకి చేసిన అనువాద వాక్యాల్లో అన్వయం లోపిస్తుంది. దానివల్ల పఠనీయతకు, అర్థవగాహనకు ఆటంకం కలుగుతుంది.

3.4.1 వదిలిపేయబడిన క్రియలు

1.కనిపిస్తుంది – Positioned in these postures only *(పేజీ నెం. 43 వాసుదేవ్, 45 శ్రీదేవి)*

- మూలంలోని కనిపిస్తుంది అనే క్రియ అనువాదంలో కనిపించడంలేదు. ఇలా క్రియలను వదిలి పేయడం వల్ల అర్థ భంగం కలుగుతుంది. Seen in these postures అంటే కొంత మేరకు మూల గ్రంథం అర్థాన్ని అనువాదంలో అందించవచ్చు.

2.నాందీ పద్యంలో 8,12,18,20 పదాలు ఉంటాయి – These rhymes may be 8,12,18,20. *(పేజీ నెం. 24 వాసుదేవ్, 23 శ్రీదేవి)*

- ఉంటాయి అను మూల భాషా క్రియా పదాన్ని అనువాద గ్రంథంలో వదిలిపేశారు. దీని వల్ల మూల గ్రంథ సంపూర్ణ అర్థం అనువాద గ్రంథం అందించలేకపోవచ్చు.

3.4.2 క్రియా భేదాలు

1. తెలుస్తుంది – understood *(పేజీ నెం. 7 వాసుదేవ్ & శ్రీదేవి)*

- తెలుస్తుంది అనేది వర్తమాన కాలాన్ని తెలిపే క్రియ కాని అనువాదం చేసిన పదం (understood) మాత్రం భూతకాలాన్ని తెలిపే క్రియగా మారిపోయింది. అనువాదం చేసేటప్పుడు కాలాలను మారిపోకుండా చూసుకోవాలి. మూల గ్రంథం లోని క్రియాపదం ఏ కాలంలో ఉంటే అనువాద గ్రంథంలోని క్రియా పదం కూడా ఆ కాలంలోనే ఉండాలి. అప్పుడే అర్థ భంగం కలుగకుండా ఉంటుంది.

2. పరిశీలించే – Studying *(పేజీ నెం. 70 వాసుదేవ్, 76 శ్రీదేవి)*

- పరిశీలించడం అను క్రియా పదానికి studying అనే క్రియ కాకుండా observing అనే క్రియ పదాన్ని వాడితే అర్థం సరిగ్గా సరిపోతుంది.

3. వస్తున్నాం – We came *(పేజీ నెం. 78 వాసుదేవ్, 86 శ్రీదేవి)*

- వస్తున్నాం అనేది వర్తమాన కాలాన్ని తెలిపే క్రియ కాని అనువాదం చేసిన పదం (We came) మాత్రం భూతకాలాన్ని తెలిపే క్రియగా మారిపోయింది. అనువాదం చేసేటప్పుడు కాలాలను మారిపోకుండా చూసుకోవాలి. మూల గ్రంథం లోని క్రియాపదం ఏ కాలంలో ఉంటే అనువాద గ్రంథంలోని క్రియా పదం కూడా ఆ కాలంలోనే ఉండాలి. అప్పుడే అర్థ భంగం కలుగకుండా ఉంటుంది.

3.5 వచనం

భాషలో "వచనం" (Number) అనేది ఒక మూలభూత వ్యాకరణ అంశం. ఇది పదం సూచించే వస్తువుల సంఖ్యను నిర్ధారిస్తుంది. సాధారణంగా ఏ భాషలోనైనా వచనాలు రెండు ప్రధాన రూపాలలో కనిపిస్తాయి — ఏకవచనం (Singular) మరియు బహువచనం (Plural). అయితే, ఈ రెండు రూపాలు వ్యక్తీకరించే పద్ధతి, రూపాంతర నియమాలు భాషను బట్టి మారుతాయి.

తెలుగు భాషలో వచన మార్పులు ప్రధానంగా ప్రత్యయాల (suffixes) రూపంలో జరుగుతాయి. ఉదాహరణకు – "పుస్తకం" అనే పదానికి బహువచనం "పుస్తకాలు". ఇంగ్లీష్‌లో అటువంటి మార్పులు సాధారణంగా పదం చివరికి "s", "es" వంటి అక్షరాలను జతచేసే విధంగా జరుగుతాయి – ఉదాహరణకు: book → books, class → classes. ఇంకా, ఇంగ్లీష్‌లో కొన్ని అసాధారణ బహువచనాలు ఉంటాయి (man → men, child →

children) — ఇవి "irregular plurals"గా పిలవబడతాయి. తెలుగు భాషలో కూడా కొన్నిసార్లు అసాధారణ రూపములు కనిపించవచ్చు, కానీ అవి సాధారణ భాషా వాడుకలో తక్కువ.

ఈ అధ్యయనంలో తెలుగు మరియు ఇంగ్లీష్ భాషలలో వచనాల వ్యవస్థను విశ్లేషించి, వాటి మధ్య ఉన్న తేడాలు, సమానతలు, రూపాంతర నిబంధనలు పరిశీలించబడ్డాయి.

3.5.1 వచన భేదాలు

1. ప్రాచీన కాలం – Ancient periods *(పేజీ నెం. 6 వాసుదేవ్ & శ్రీదేవి)*

    - ప్రాచీన కాలం అనేది ఏకవచన పదం. అనువాదంలో మూలంలోని ఏకవచన పదం కాస్తా Ancient periods(ప్రాచీన కాలాలు) అని బహువచనంగా మారిపోయింది. ప్రాచీన కాలం అన్న పదం అర్థవంతంగా ఉంటుంది కానీ ప్రాచీన కాలాలు(Ancient periods) అనే పదం వాడుక భాషలో అసలు కనిపించదు. అనువాదం చేసేటప్పుడు ఇలాంటి చిన్న చిన్న తప్పులని చేయకుండా చూసుకోవాలి.

2. కథకులు – Narrative artist *(పేజీ నెం. 7 వాసుదేవ్ & శ్రీదేవి)*

    - కథకులు అనేది బహువచన పదం. అనువాదంలో మూలంలోని బహువచన పదం కాస్తా Narrative artist (కథకుడు) అని ఏకవచనంగా మారిపోయింది. అనువాదం చేసేటప్పుడు ఇలాంటి చిన్న చిన్న తప్పులని చేయకుండా చూసుకోవాలి.

3. కథలు – Katha *(పేజీ నెం. 9 వాసుదేవ్, 10 శ్రీదేవి)*

- కథలు అనేది బహువచన పదం. అనువాదంలో, మూలంలోని బహువచన పదం కాస్తా katha (కథ)అని ఏకవచనంగా మారిపోయింది. మూల గ్రంథం అర్థం మారిపోయే అవకాశం ఉంది

4. కుల – Castes *(పేజీ నెం. 9 వాసుదేవ్, 10 శ్రీదేవి)*

- కుల అనేది ఏకవచన పదం. అనువాదంలో మూలంలోని ఏకవచన పదం కాస్తా Castes (కులాలు) అని బహువచనంగా మారిపోయింది.

5. చలనం – Movements *(పేజీ నెం. 25 వాసుదేవ్, 24 శ్రీదేవి)*

- చలనం అనేది ఏకవచన పదం. అనువాదంలో మూలంలోని ఏకవచన పదం కాస్తా Movements (చలనాలు) అని బహువచనంగా మారిపోయింది.

6. పద్ధతి – Styles *(పేజీ నెం. 37 వాసుదేవ్,39 శ్రీదేవి)*

- పద్ధతి అనేది ఏకవచన పదం. అనువాదంలో మూలంలోని ఏకవచన పదం కాస్తా Styles (పద్ధతులు) అని బహువచనంగా మారిపోయింది. Style (పద్ధతి) అని వాడితే అర్థవంతంగా ఉంటుంది.

7. వేషం – Costumes *(పేజీ నెం. 25 వాసుదేవ్, 24 శ్రీదేవి)*

- వేషం అనేది ఏకవచన పదం. అనువాదంలో మూలంలోని ఏకవచన పదం కాస్తా Costumes (వేషాలు) అని బహువచనంగా మారిపోయింది. Costume (వేషం) అని వాడితే అర్థ లోపం జరగకుండా ఉంటుంది.

8. నటన – Actions *(పేజీ నెం. 25 వాసుదేవ్, 24 శ్రీదేవి)*

- నటన అనేది ఏకవచన పదం. అనువాదంలో మూలంలోని ఏకవచన పదం కాస్తా Actions (నటనలు) అని బహువచనంగా మారిపోయింది. Action (నటన) అని వాడితే మూల గ్రంథ అర్థం సరిగ్గా సరిపోతుంది.

9. చెమట బిందువు – Sweats *(పేజీ నెం. 49 వాసుదేవ్, 50 శ్రీదేవి)*

- చెమట బిందువు అనేది ఏకవచన పదం. అనువాదంలో మూలంలోని ఏకవచన పదం కాస్తా Sweats (చెమట బిందువులు) అని బహువచనంగా మారిపోయింది.

10. లక్షణం – Characteristics *(పేజీ నెం. 48 వాసుదేవ్, 51 శ్రీదేవి)*

- లక్షణం అనేది ఏకవచన పదం. అనువాదంలో మూలంలోని ఏకవచన పదం కాస్తా Characteristics (లక్షణాలు) అని బహువచనంగా మారిపోయింది. Characteristic (లక్షణం) అని వాడితే మూల గ్రంథ అర్థం అనువాద గ్రంథంలో ప్రతిఫలిస్తుంది.

3.6 విభక్తి

తెలుగు భాషలో, విభక్తులు నామవాచకాలకు పరంలో చేరుతాయి. అంటే పదాల చివర మార్పులు జరిగి, వాక్యంలోని పదాల మధ్య సంబంధాన్ని తెలియజేస్తాయి. ఉదాహరణకి, "రాముడు", "రాముని", "రాముతో" వంటి రూపాలు పదాల చివర మారిపోతాయి. కానీ ఇంగ్లీష్ భాషలో, పదాలు రూపాంతరం చెందకుండా, సంబంధాలను prepositions (e.g., "to", "with", "from") ని పదాలకు ముందు చేరుస్తారు. ఈ విధంగా, తెలుగు భాషలో విభక్తులు పదాల పరంలో చేరితే, ఇంగ్లీష్‌లో అవి పదాలకు పూర్వంలో చేరుతాయి.

3.6.1 విభక్తి భేదాలు

1. శివుని – of shiva *(పేజీ నెం.15 వాసుదేవ్ & శ్రీదేవి)*

- శివుని అన్నప్పుడు విభక్తి పదానికి పరంలో చేరింది. కాని ఆంగ్లంలో మాత్రం పదానికి పూర్వంలో చేరింది.

2. లో – With *(పేజీ నెం. 24 వాసుదేవ్, 23 శ్రీదేవి)*

   - లో అను విభక్తికి With అనే ప్రిపోసిషన్ (Preposition) వాడారు. కాని With అనేది తో అను విభక్తికి సమానార్థకంగా ఉంటుంది. లో అను దానికి In అనే ప్రిపోసిషన్ (Preposition) వాడాలి.

3. పడవ పాటల్లో – On boats *(పేజీ నెం. 53 వాసుదేవ్, 57 శ్రీదేవి)*

   - లో అను విభక్తికి On అనే ప్రిపోసిషన్ (Preposition) వాడారు. కాని On అనేది మీద అను విభక్తికి సమానార్థకంగా ఉంటుంది. లో అను దానికి In అనే ప్రిపోసిషన్ (Preposition) వాడాలి.

4. వ్యవసాయ పాటల్లో – At agricultural fields *(పేజీ నెం. 53 వాసుదేవ్, 56 శ్రీదేవి)*

   - లో అను విభక్తికి At అనే ప్రిపోసిషన్ (Preposition) వాడారు. కాని లో అను దానికి In అనే ప్రిపోసిషన్ (Preposition) వాడాలి

3.7 వాక్య నిర్మాణం

వాక్య నిర్మాణంలో అలంకారికత, పొడపైన వాక్యాలు, శబ్దప్రాశస్త్యం, మరియు భావప్రధానత ప్రధానమైన అంశాలుగా ఉంటాయి. ఈ వాక్యాలు కేవలం కథను చెప్పడం మాత్రమే కాదు, భక్తిని రేకెత్తించే విధంగా, సాంస్కృతిక విలువలు ఉట్టిపడే విధంగా ఉంటాయి.

ఒగ్గు కథల్లో ఒకే వాక్యంలో అనేక భావాలను కలుపుతూ, వాక్యాన్ని ఓ ప్రకాశవంతమైన భావ ఉద్దీపనగా తీర్చిదిద్దుతారు. శ్రోతకు ఆ మాటల ఊపు తెప్పించే విధంగా, పదబంధాల నాటకీయత, శబ్దాల ప్రవాహం గల వాక్య నిర్మాణం కనిపిస్తుంది.

ఈ వాక్య నిర్మాణాన్ని అనువదించడం అనేది ఒక సవాళ్లతో కూడిన పని, ఎందుకంటే దీనిలో కేవలం పదాలని అనువదించడం కాదు — భావాన్ని, సంగీతాన్ని, భావోద్వేగాన్ని కూడా సరైన రీతిలో పట్టుకోవడం అవసరం.

వాసుదేవ్ సింగ్ గారు రాసిన *ఒగ్గు కథ అభినయ సమన్వయం* లో,

- ➢ వాక్యాలు ఎక్కువగా దీర్ఘంగా ఉన్నాయి.
- ➢ ఒకే వాక్యంలో అనేక భావాలను కలిపారు.
- ➢ ఆలంకారికత ఎక్కువగా ఉంది.

దానికి డా. శ్రీదేవి గారు రాసిన *oggu katha accompanied imitations and expressions* అను అనువాదం గ్రంథం లో,

- ➢ వాక్యాలు చిన్నచిన్నగా విడదీశారు.
- ➢ భావాన్ని స్పష్టంగా, నాటకీయత తగ్గించి చెప్పారు.

1. ఉదాహరణ : (తెలుగులో)

" కామరతి అంకించి, బొంకించి అలసేర్పులు నేర్పి, రాయటువంటి భీరప్పను లక్కవలె కరిగించి అరచేతిలో బెల్లంబెట్టి, చెంపకు చెంప చెమటలు రాబెట్టి, మాడకు తీపులు రాబెట్టి కాలిమీద కాళ్ళేసుకోమని, కంట్లోపేలు పెట్టుకోమని, ఆకులలో ఉమ్మేయమని, కాలి మీద కాల్దీయక ముందే కంట్లోపేలు దీయకముందే, ఆకులో ఉమ్మి ఆరకముందే వస్తానని" చెప్పి తప్పించుకొని నాగులకొండ పట్నం పారిపోయి తండ్రి వరభూపతికి బీరప్ప పట్టుకొని బాధించిన సంగతంతా చెప్పెను."

ఆంగ్లంలో,

“Kaamarati lied, made him believe her words and cheated him. She change the stone hearted Beerappa into liquor and said she will return with in span of seconds in many way and ran to Nagula Konda city. She anecdotes the whole sequence to her father Nara Bhoopathi.”

(పేజీ నెం. 137 వాసుదేవ్, 157 శ్రీదేవి)

- పై ఉదాహరణలో, వాసుదేవ్ సింగ్ గారు రాసిన *ఒగ్గు కథ అభినయ సమన్వయం* గ్రంథంలోని వాక్యం చాలా పెద్దగా, ఆలంకారికంగా ఉంది. ఆంగ్ల అనువాదంలో ఒకటి కన్నా ఎక్కువ వాక్యాలు ఉన్నాయి, ఆలంకారికత లేదు.
- తెలుగు గ్రంథంలో ఒక్క వాక్యంలో చెప్పిన అంశాన్ని ఆంగ్లంలో మూడు వాక్యాలుగా విడగొట్టారు.
- తెలుగులో భావాన్ని ఘనంగా చూపించేందుకు వాక్యాన్ని పెద్దగా నిర్మించగా ఆంగ్లంలో మాత్రం అర్థాన్ని స్పష్టంగా చెప్పేందుకు వాక్యాన్ని చిన్నచిన్నగా చేసారు అనుకోవచ్చు.

2. ఉదాహరణ : తెలుగులో

“నీకు ముంజేతి కడియాలు ముద్దుటి ఉంగరాలు అయిదేళ్ళకు భటువులు అంబరాన గొలుసులు బహుమతిగా యిస్తా తీసుకొని పో” అనెను.”

ఆంగ్లంలో,

wrist bracelets, finger rings and Ambaraana golusulu (a type of traditional neck chains) as a gift and come take them away.

(పేజీ నెం. 146 వాసుదేవ్, 166 శ్రీదేవి)

- పై ఉదాహరణలో, వాసుదేవ్ సింగ్ గారు రాసిన ఒగ్గు కథ అభినయ సమన్వయం గ్రంథంలోని వాక్యం, అనువాదంలోని వాక్యం రెండు ఒకే వాక్యంలో ఉన్నప్పటికీ తెలుగులో ఉన్న ఆలంకారికత ఆంగ్లంలో లేదు.

3.8 జాతీయాలు

జాతీయాలు (నానుడులు) అనేవి ఒక భాషలో సాధారణంగా వాడే చిత్రాత్మక పదబంధాలు, అవి ప్రత్యక్ష అర్థాన్ని కాకుండా నిగూఢ భావాన్ని ఇచ్చేలా ఉంటాయి. ఒగ్గు కథలలో ఈ జాతీయాలు విస్తృతంగా ఉపయోగించబడతాయి – ఎందుకంటే అవి కథను మరింత శక్తివంతంగా, భావోద్వేగభరితంగా చెబుతాయి.

1. చేసిన బొమ్మ – beautiful doll made by *(పేజీ నెం.98 వాసుదేవ్, 108 శ్రీదేవి)*

    - ఇక్కడ చేసిన బొమ్మ అని ఉంది కానీ బొమ్మ ప్రాణం లేనిదని చెప్పడం రచయిత ఉద్దేశం కాదు ఆ బొమ్మకి ఉన్న అందంతో పోల్చడం ఆయన ఉద్దేశ్యం. దీనిని ఆంగ్లంలోకి అనువదించినపుడు పదానువదం (Literal translation) చేసారు ఆ కారణంగా మూలంలో ఉన్న అర్థ ఆంతర్యం అనువాదంలో కనిపించడం లేదు.

2. అంబటి కుండ – Big cooking vessel *(పేజీ నెం.97 వాసుదేవ్, 108 శ్రీదేవి)*

    - అంబటి కుండ అనే పాత్ర స్వరూపాన్ని ఇంకొక మనిషితో పోల్చడం తెలుగు గ్రంథంలో ముఖ్య ఉద్దేశ్యం. దీనిని ఆంగ్లంలోకి అనువదించినపుడు పదానువదం (Literal translation) చేసారు ఆ కారణంగా మూలంలో ఉన్న అర్థ ఆంతర్యం అనువాదంలో కనిపించడం లేదు. Big cooking vessel (పెద్ద వంట పాత్ర) అన్న వాక్యం అంబటి కుండ జాతీయం అందించే అర్థానికి సరిపోవడం లేదు.

3. అంబట్లో తెడ్డు – Sweet dish *(పేజీ నెం.97 వాసుదేవ్, 108 శ్రీదేవి)*

- అంబట్లో తెడ్డు అంటే అంబలి చేస్తున్నప్పుడు పైన వచ్చే తెల్లని నురుగు అని అర్థం కానీ అనువాదంలో దానిని Sweet dish అని అనువదించారు. దాని వల్ల మూలంలోని అర్థం చెడిపోయే అవకాశం ఉంది.

3.9 సామెతలు

సామెతలు అనేవి తరతరాలుగా వస్తున్న ప్రజా జ్ఞానాన్ని, అనుభవాన్ని సంక్షిప్తంగా, ప్రతిభావంతంగా తెలిపే వాక్యాలు.తెలుగు సామెతలకు సరిపోయే ఆంగ్ల సామెతలు ఉంటే ఉపయోగించాలి, లేకపోతే స్వేచ్ఛా అనువాదం అవసరం.

1. ఏనుగోలే పోయి పీనుగోలే వచ్చిండు – Went like a pride elephant for the girl and returned back like a dead soul *(పేజీ నెం.138 వాసుదేవ్, 158 శ్రీదేవి)*

- ఇక్కడ పదానువదం (Literal translation) చేసారు. మూలంలో ఉన్న అర్థం అనువాదంలో కనిపించడం లేదు.

3.10 ధ్వన్యనుకరణాలు

ఒగ్గు కథలు ముఖ్యంగా వాచిక ప్రదర్శనగా రూపొందిన జానపద శైలిలోనివి. అందువల్ల, శ్రోతల దృష్టిని ఆకర్షించడానికి, భావాన్ని శబ్ద రూపంలో ప్రక్షిప్తం చేయడానికి ధ్వన్యనుకరణలు (Onomatopoeia) అపూర్వంగా ఉపయోగించబడతాయి. ఉదాహరణకి,

1. దాదిమ్మలో.. – Daadimmalo *(పేజీ నెం.136 వాసుదేవ్, 156 శ్రీదేవి)*

- ధ్వన్యనుకరణం తనంతట తానే అర్థం ఉన్న పదం కాదు, కానీ దాన్ని విని శ్రోతలో ఉత్కంఠ, గంభీరత, లేదా ఆనంద ఛాయలు కలుగుతాయి.
- శబ్దాన్ని పదార్థంగా కాక భావంగా అనువదించాలి.దాదిమ్మలో" అనగా ఖచ్చితమైన అర్థం లేదు, కానీ అది ఆధ్యాత్మిక ఉత్సాహంను కలిగించడంలో కీలకం.
- కొన్ని పదాలు తర్జుమా చేయలేము. అప్పుడు భాషా సంస్కృతికి తగ్గట్టు వేరొక పదంను సృష్టించాలి/వాడాలి.
- దాదిమ్మలో లాంటి పదాలను వదిలేయకూడదు. అవి కథకి శబ్ద స్వరూపాన్ని ఇస్తాయి.
- పదాల ధ్వనిమాధుర్యం అనువాదంలో తగినంత స్థాయిలో పునఃసృష్టించాలి.

అధ్యాయం 4

4. అనువాదం – సాంస్కృతికాంశాలు – తులనాత్మక పరిశీలన

భాష సంస్కృతి నుంచి పుడుతుంది. అలా సంస్కృతి నుంచి పుట్టిన భాష తిరిగి సంస్కృతిని తెలియజేయడానికి ఉపయోగపడుతుంది. భాష, సంస్కృతి పరస్పర సంబంధాన్ని కలిగి ఉండడం వల్ల Vladimir Ivir, "Translating Means Translating cultures not languages" (Ivir 1987:35) అని అన్నారు. రచనలో సాంస్కృతిక అంశాలు ఎంత ఎక్కువగా ఉంటే అనువదనీయత (translatability) అంత తగ్గుతుంది. ఈ సాంస్కృతికాంశాలను Ethnicity factor(the - e - factor) అని అనువదనీయతను translatability factor(the - t - factor) అని రంగారావు గారు అన్నారు. "the Higher the ethnicity- factor(the - e - factor) the harder the translator's struggle. Translatability(the – t – factor) is determined largely by the ethnic gravity and dialectal ambience of vernacular short story: the more Indian the story the worse the going for the translator (and the story translated). (the t-factor is inversely proportional to the – e- factor) (Ranga rao 1995: 265)

మూల భాషలోని సాంస్కృతిక అభివ్యక్తులకు లక్ష్య భాషలో సమానార్థకాలు లేనప్పుడు అనుసరించదగిన ఏడు వ్యూహాలను Vladimir Ivir అనే యుగోస్లోవియా అనువాదవేత్త తెలిపారు.(Ivir 1995: 37) అవి:

1. ఆదానం(borrowing): మూల భాషా పదాన్ని లక్ష్య భాషలో లక్ష్య భాష లిపిలో రాయడం.
2. నిర్వచనం(definition): మూల భాషా పదాన్ని ద్విభాషా నిఘంటువులో లాగా నిర్వచించడం.

3. శబ్దానువాదం(literal translation): మూల భాషా పదాన్ని లక్ష భాషలో పద పదానువాదం చేయడం.
4. ప్రత్యరోపణం(substitution): మూల భాషా పదానికి లక్ష్య భాషలో పాక్షిక సమానార్థకాన్ని వాడడం.
5. నూతన పదసృష్టి(lexical creation): మూల భాషా పదానికి లక్ష్య భాషలో సమానార్థకాన్ని సృష్టించడం.
6. తొలగింపు(omission): మూల భాషా పదాన్ని లక్ష్య భాషలో అనువదించకుండా వదిలిపేయడం.
7. చేర్పు(addition): మూల భాషలో రచయిత చెప్పకుండా వదిలిపేసిన అంశాలను లక్ష్య భాష పాఠకుని సౌకర్యం కోసం అదనంగా చేర్చడం.

పై వ్యూహాల్లో ఏదైనా ఒక్క వ్యూహాన్ని కానీ, ఒకటి కంటే ఎక్కువ వ్యూహాలను కానీ అనుసరించి సమానార్థక సాంస్కృతిక పదాల అనువాద సమస్యలను పరిష్కరించవచ్చు.

డా. వాసుదేవ్ సింగ్ గారు రాసిన *ఒగ్గు కథ అభినయ సమన్వయం* అను పుస్తకాన్ని డా. శ్రీదేవి గారు అనువదించిన *Oggu katha accompanied imitations and expressions* అను పుస్తకంతో తులనాత్మకంగా పరిశీలించినప్పుడు కనిపించిన కొన్ని సాంస్కృతిక అంశాలు.

4.1 కుల వాచకాలు

1. కురుమ

జానపద కళలను గురించి వివరించేటప్పుడు వారు ప్రదర్శించే కలను మాత్రమే కాకుండా వారి వృత్తిని కూడా వివరించాల్సి ఉంటుంది. ఏ కులం వారైతే ఈ ఒగ్గు కథను ప్రదర్శిస్తారో ఆ కులం వారి గురించి ఆ ప్రాంతం వారికి మాత్రమే తెలిసే

అవకాశం ఉంటుంది. ఇలా జానపద కళలను గురించి అనువాదం చేస్తున్నప్పుడు ఆ కళను ప్రదర్శించే కులం వారి వృత్తి, జీవన విధానం గురించి చెబితే ఇతర రాష్ట్రాల, దేశాల శ్రోతలకు సులభంగా అర్థమవుతుంది.

ఇలా జానపద కళలను ప్రదర్శిస్తున్నప్పుడు ప్రదర్శకుల జీవన విధానం, వృత్తిని రంగస్థలం మీద తెలియజేయడం కష్టం కానీ జానపద కళ గురించి రాసినప్పుడు వారి వృత్తి జీవన విధానం గురించి తెలపడానికి వీలవుతుంది. అలా తెలుపడం ద్వారా జానపద కళారూపాల ఉనికిని విస్తరింపచేయవచ్చు.

కురుమ అనేది తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పదం దీనికి అనువాద గ్రంథంలోని ఆంగ్లంలో దీనికి సమానార్థకం లేదు. కాబట్టి Ivirs వ్యూహాల్లో ఆదానం అను వ్యూహాన్ని పాటించి, ఆ తరువాత నిర్వచనం అను వ్యూహాన్ని ఉపయోగించి ఆ పదానికి ఉన్న ప్రాముఖ్యతని, చరిత్రని తెలియజేయాల్సి ఉంటుంది.

2. ఎరుకల సాని

ఈ పదం మూల గ్రంథం లోని ఈ పదం పాఠకుల నమ్మకాలని ప్రతిబింబిస్తుంది. ఇలా నమ్మకాలకు సంబంధించిన విషయాలను అనువాదం చేసినప్పుడు తెలుగేతర పాఠకులు ఈ నమ్మకాలను నమ్మొచ్చు, నమ్మకపోవచ్చు.

ఎరుకల సాని అనే పదానికి ఆంగ్లంలో Fortune teller అనే పదాన్ని అనువాదకురాలు ఉపయోగించారు. ఆ పదం వాడటం వల్ల తెలుగేతర పాఠకులకు జ్యోతిష్యం చెప్పేవారందరూ స్ఫురణలోకి వస్తారు. అప్పుడు తెలుగేతర పాఠకులకు సరైన అర్థం అందలేకపోవచ్చు.

ఇలా కురుమ, గొల్ల, ఎరుకల సాని మొదలైన కుల వాచకాలను అనువాదం చేసేటప్పుడు మూల గ్రంథంలోని అర్థాన్ని అనువాద గ్రంథంలో ఆర్థభంగం కలగకుండా అనువదించాలి.

4.2 బంధువాచకాలు

- బావ, మరదలు – Cousin

అనువాద గ్రంథంలో డా. శ్రీదేవి గారు బావ, మరదలు అనే పదాలకి ఆంగ్లంలోని Cousin అను మాటని సమానార్థకంగా వాడారు. దీనివల్ల మూల గ్రంథం అందించే అర్థం అనువాద గ్రంథం అందించట్లేదు.

శంకర నారాయణ గారి ఇంగ్లీషు – ఇంగ్లీషు – తెలుగు నిఘంటువులో Cousin అను మాటకి అక్క, అన్న అను అర్థం ఉంది. ఆయన నిఘంటువు ప్రకారమే బావ అంటే brother in law అని మరదలు అంటే sister in law అనే అర్థం ఉంది.

వీటితో పాటు ఇంకొక సమస్య కూడా ఉంది. Brother in law అంటే వయసులో తేడా ఏమి తెలియదు. కాని బావ అన్నప్పుడు మనకంటే వయసులో పెద్దవాళ్ళు అని తెలుస్తుంది కానీ brother in law అన్నప్పుడు తెలుగేతర పాఠకులకి వయసులో తేడ గురించి ఏం అర్థం కాదు. ఎందుకంటే తెలుగులో బావ, బావమరిది, వదిన, మరదలు అను పదాలు ఉన్నాయి. బావ అంటే మనకన్నా వయసులో పెద్దవాడు, బావమరిది అంటే మనకన్నా వయసులో చిన్నవాడు అని అర్థం. అలాగే వదిన అంటే వయసులో పెద్దది మరదలు అంటే వయసులో చిన్నది అని అర్థం. కాబట్టి పెద్ద (Elder) చిన్న (Younger) అను పదాలను brother in law, sister in law కి ముందు చేర్చడం ద్వారా వయసులో తేడాను స్ఫురింప చేసి మూల గ్రంథ అర్థానికి భంగం కలగకుండా చూడాలి.

- మేనమరదల్లారా

మేనమరదల్లారా అనే పదాన్ని అనువాద గ్రంథంలో Oh cousins అని అనువదించారు. కానీ Cousins అనే పదానికి అక్క, చెల్లి, తమ్ముడు, అన్న, బావ, బావమరిది, మరదలు, వదిన అను అర్థాలు అన్ని వస్తాయి. ఇక్కడ మేనమరదల్లారా అనే పదాన్ని Oh cousins అని అనువదించడం వల్ల Cousin అంటే ఏ అర్థాన్ని స్వీకరించాలో తెలుగేతర పాఠకులకి తెలియదు కాబట్టి ఈ పాక్షికానువాదం వల్ల మూల గ్రంథ అర్థం చెడిపోతుంది. మేన అంటే

Maternal అని, మరదలు అంటే sister in law అని అనువదించవచ్చు. అలాగే మరదలు అంటే వయసులో చిన్న అన్న విషయం కూడా తెలుగేతర పాఠకులకు అర్థం కావాలంటే sister in law కి ముందు Younger అను పదం చేర్చి మరదలు అనగా younger sister in law అని అనువదిస్తే కొంతమేరకు మూల గ్రంథ అర్థాన్ని అనువాద గ్రంథంలో నిలుపవచ్చు.

- తమ్ముడా బీరప్ప

తమ్ముడా బీరప్ప అను పదాన్ని అనువాదకురాలు Oh brother Beerappa అని అనువదించారు. తమ్ముడు అంటే వయసులో చిన్న అనే విషయం తెలుగు పాఠకులకి తెలుస్తుంది కాని Brother అనే పదం వయస్సులో చిన్న లేక పెద్ద అనే తేడాని వ్యక్తపరచట్లేదు. కాబట్టి మూలంలోని అర్థానికి తెలుగేతర పాఠకులకి చేరే అర్థానికి భేదం కలుగుతుంది. తమ్ముడు అంటే వయసులో చిన్న అను విషయం తెలుపడానికి brother అను మాటకి ముందు Younger అని చేర్చి Younger brother (తమ్ముడు) అని అనువదిస్తే అర్థ భంగం కలగకుండా ఉంటుంది.

- మేనకోడళ్ళు

మేనకోడళ్ళు అనే పదాన్ని అనువాదకురాలు Cousins అని అనువదించారు. కానీ మేనకోడళ్ళు అనే పదానికి Cousins అను పదం సమానార్థకంగా సరిపోదు. దాని వల్ల మూల గ్రంథ అర్థం అనువాద గ్రంథంలో మారిపోతుంది. మేన అంటే Maternal అని కోడళ్ళు అంటే Daughter in law అని అనువదిస్తే సరిగ్గా సరిపోతుంది.

4.3 ఆచారాలు

- ముత్యాల పోలు

ముత్యాల వోలు అనేది తెలుగు ప్రాంతం వారి ఆచార సాంప్రదాయాలకు సంబంధించిన పదం. ఇది తెలుగేతర పాఠకులకు అర్థమయ్యే అవకాశం తక్కువ ఎందుకంటే ఒక ప్రాంతం వారి ఆచారాలు మరొక ప్రాంతం వారి ఆచారాలు చాలా భిన్నంగా ఉంటాయి. అంటే మూలం గ్రంథ తెలుగు పాఠకుల ఆచారాలకు, అనువాద గ్రంథ ఆంగ్ల పాఠకుల ఆచారాలకు మధ్య ఎంతో భిన్నత్వం ఉంది. అలాగే ఈ పదానికి అనువాద గ్రంథ భాష అయినా ఆంగ్లంలో సమానార్థకం లేదు. కాబట్టి Ivirs వ్యూహాల్లో ఆదానం అను వ్యూహాన్ని పాటించి ముత్యాల వోలు అను పదాన్ని ఆంగ్ల భాషా లిపిలో రాసి, ఆ తరువాత నిర్వచనం అను వ్యూహాన్ని ఉపయోగించి ఆ పదానికి ఉన్న ప్రాముఖ్యతని, అర్థాన్ని వివరిస్తే మూల గ్రంథ అర్థాన్ని కాపాడగలుగుతాము.

- మేనరిక వివాహం

మేనరిక వివాహం అనేది తెలుగు వారి ఆచార సాంప్రదాయాలకు సంబంధించిన పదం. దీనిని అనువాదకులు Marrying cousins అని అనువదించారు. ఇక్కడ cousins అంటే అక్క, చెల్లి, తమ్ముడు, అన్న, బావ, బావమరిది, మరదలు, వదిన అను అర్థాలు అన్ని వస్తాయి. దాని ప్రకారం తెలుగు వారు అక్క చెల్లెలని కూడా పెళ్లి చేసుకుంటారు అని అపార్థం చేసుకునే అవకాశం ఉంది. ఎందుకంటే మేనరిక వివాహం గురించి తెలుగేతర పాఠకులకు అర్థమయ్యే అవకాశం తక్కువగా ఉంటుంది.
ఒక ప్రాంతం వారి ఆచారాలు మరొక ప్రాంతం వారి ఆచారాలు చాలా భిన్నంగా ఉంటాయి. అంటే మూల గ్రంథ తెలుగు పాఠకుల ఆచారాలకు, అనువాద గ్రంథ ఆంగ్ల పాఠకుల ఆచారాలకు మధ్య ఎంతో భిన్నత్వం ఉంది. మేనరిక అంటే Maternal అని వివాహం అంటే mariage అనే సమానార్థకాలు అనువాద గ్రంథ భాష అయిన ఆంగ్లంలో ఉన్నాయి. కాబట్టి మేనరిక వివాహం అను పదాన్ని Maternal marriage అని అనువదించి ఆ ఆచారానికి ఉన్న ప్రాముఖ్యతని వివరిస్తే మూల గ్రంథ ఆచారాన్ని విశ్వ వ్యాప్తం చేయవచ్చు. మూల గ్రంథంలోని అర్థాన్ని సరిగ్గా చేరవేయవచ్చు.

4.4 వస్త్రధారణ

ఒగ్గు కథ ప్రదర్శన సమయంలో ఒగ్గు కళాకారుల వేషధారణ కూడా సాంస్కృతిక అంశాలలో భాగం.

1. దోతీ (Dhoti)

   దోతీ అను పదాన్ని అనువాదకురాలు కూడా dhoti అనువదించారు(Sridevi, పేజీ నెం. 134). ఇక్కడ అనువాదకురాలు Ivirs వ్యూహాల్లోని ఆదానం అను వ్యూహం వాడి మూల గ్రంథంలోని తెలుగు భాషా పదాన్ని అనువాద గ్రంథ భాష అయిన ఆంగ్ల భాషా లిపిలో రాసి, తరువాత నిర్వచనం అను వ్యూహాన్ని పాటించింది. దోతీ అను పదానికి అనువాద గ్రంథ భాష అయిన ఆంగ్లంలో సమానార్థకం

లేకపోవడం వల్ల Ivirs వ్యూహాలు వాడి తెలుగేతర పాఠకులకు మూల గ్రంథ అర్థాన్ని చేరవేయవచ్చు.

2. సెల్ల (Sella)

సెల్ల అను పదాన్ని అనువాదకురాలు కూడా Sella అని అనువదించారు(Sridevi, పేజీ నెం. 134). ఇక్కడ అనువాదకురాలు Ivirs వ్యూహాల్లోని ఆదానం అను వ్యూహం వాడి మూల గ్రంథంలోని తెలుగు భాషా పదాన్ని అనువాద గ్రంథ భాష అయిన ఆంగ్ల భాషా లిపిలో రాసి, తరువాత నిర్వచనం అను వ్యూహాన్ని పాటించింది. సెల్ల అను పదానికి అనువాద గ్రంథ భాష అయిన ఆంగ్లంలో సమానార్థకం లేకపోవడం వల్ల Ivirs వ్యూహాలు వాడి తెలుగేతర పాఠకులకు మూల గ్రంథ అర్థాన్ని చేరవేయవచ్చు.

3. నాగబంధనం (Nagabandhanam)

నాగబంధనం అను పదాన్ని అనువాదకురాలు కూడా Nagabandhanam అని అనువదించారు(Sridevi, పేజీ నెం. 134). ఇక్కడ అనువాదకురాలు Ivirs వ్యూహాల్లోని ఆదానం అను వ్యూహం వాడి మూల గ్రంథంలోని తెలుగు భాషా పదాన్ని అనువాద గ్రంథ భాష అయిన ఆంగ్ల భాషా లిపిలో రాసి, తరువాత నిర్వచనం అను వ్యూహాన్ని పాటించింది. సెల్ల అను పదానికి అనువాద గ్రంథ భాష అయిన ఆంగ్లంలో సమానార్థకం లేకపోవడం వల్ల Ivirs వ్యూహాలు వాడి తెలుగేతర పాఠకులకు మూల గ్రంథ అర్థాన్ని చేరవేయవచ్చు.

4.5 వాయిద్యాలు

ఒగ్గు కథ ప్రదర్శన సమయంలో ఒగ్గు కళాకారుల వినియోగించే వాయిద్యాలు కూడా సాంస్కృతిక అంశాలలో భాగం.

1.ఒగ్గు డోలు (Drum)

ఒగ్గు డోలు అను పదాన్ని అనువాదకురాలు drum అని అనువదించారు. Drum అను పదానికి ఒగ్గు డోలు అను పదానికి అర్థ భేదం ఉంది. Drum అంటే తెలుగేతర పాఠకులకి drum లో అనేక రకాలు వాయిద్యాలు స్ఫురణకి వస్తాయి. కాబట్టి ఒగ్గు డోలు అనే పదాన్ని lvir వ్యూహాల్లో ఒకటైన ఆదనం అను వ్యూహం వాడి మూల గ్రంథంలోని తెలుగు భాషా పదాన్ని అనువాద గ్రంథ భాష అయిన ఆంగ్ల భాషా లిపిలో రాసి, తరువాత నిర్వచనం అను వ్యూహాన్ని పాటించి ఒగ్గు డోలు అను పదానికి ఉన్న అర్థం అనువాదంలో తెలియజేస్తే మూల గ్రంథం లోని అర్థాన్ని అనువాద గ్రంథంలో కూడ నిలుపవచ్చు.

2.తాళాలు (Cymbals)

తాళాలు అను పదాన్ని అనువాదకురాలు Cymbals అని అనువదించారు. Cymbals అని సమానార్ధకాన్ని ఉపయోగించినప్పటికీ Cymbals పరిమాణముని బట్టి బిన్నంగా ఉంటాయి. కాబట్టి Cymbals అంటే చిన్నవ, పెద్దవా అను అనుమానం తెలుగేతర పాఠకులకు కలగవచ్చు. కావున Cymbals అని అనువదించినప్పుడు ఆ వాయిద్యాన్ని గురించి కొత్త వివరిస్తే బాగుంటుంది.

ముగింపు

ఈ సిద్ధాంత గ్రంథం ఒగ్గు కథ అనువాదం: తులనాత్మక అనుశీలన ద్వారా అనువాదశాస్త్రం మరియు జానపద సాహిత్య అధ్యయనాన్ని ఏకకాలంలో సమన్వయపరిచే ప్రయత్నం చేయబడింది. ఒగ్గు కథ అనే జానపద కళారూపం జానపదుల సంస్కృతికి ప్రాతినిధ్యం వహిస్తూ, వచన-గాన-నాట్య రూపాలలో ప్రజల జీవనాన్ని ప్రతిఫలించే మాధ్యమంగా నిలుస్తుంది. అలాంటి జీవమయమైన కళారూపాన్ని ఒక భాష నుండి మరొక భాషకు అనువదించినప్పుడు కలిగే సమస్యలను విశ్లేషించడం ఈ పరిశోధన ప్రధాన ఉద్దేశ్యం.

ఈ గ్రంథంలో ఒగ్గు కథల మూల స్వరూపం, వాటిలోని మౌలిక తత్త్వాలు, స్థానిక సామాజిక–సాంస్కృతిక సందర్భాలు, భక్తి–పౌరాణిక అంశాలు మొదలైనవి విశ్లేషించబడ్డాయి. అనువాదంలో భాషాత్మక, శైలీ సంబంధిత, భావాత్మక మార్పులు ఎలా చోటు చేసుకున్నాయో సవివరంగా అధ్యయనం చేయబడింది. మూల రచనల లోతును, వాటి భావనాసారాన్ని అనువాద గ్రంథంలో ఎలా సమర్థంగా రూపాంతరం చేయగలిగారో అనేక ఉదాహరణలతో తులనాత్మకంగా విశ్లేషించబడింది.

ఈ పరిశోధనలోని ద్వారా తెలుసుకోవాల్సిన ముఖ్యమైన అంశాలను ఈ విధంగా సంక్షిప్తీకరించవచ్చు:

1. జానపద కళారూపాల అనువాదంలో సాంకేతికతతో పాటు సాంస్కృతిక అవగాహన, ప్రాముఖ్యతని గ్రహించగల సామర్థ్యం అవసరం.
2. ఒగ్గు కథలు లౌకిక, పౌరాణిక అంశాల సమ్మిళితంగా ఉండి విభిన్న పాఠకులకు అనువాదం ద్వారా కొత్త విశ్లేషణల అవకాశాలను కలిగిస్తాయి.
3. భాషాంతర అనువాదంలో అనువాదకుడి పరిజ్ఞానం మాత్రమే కాక, సాంస్కృతిక స్పృహను కలిగిన నైపుణ్యం అవసరం.

4. తార్కికంగా విభిన్నమైన భాషా వ్యవస్థల మధ్య భావ ప్రకటనను సమర్థంగా నిర్వహించగల సామర్థ్యాన్ని అనువాదం ఎలా కలిగి ఉండాలో తెలుసుకోవడానికి ఈ గ్రంథం ఉపకరిస్తుంది.

ఈ గ్రంథంలో నిర్వహించిన తులనాత్మక విశ్లేషణ ద్వారా ఒగ్గు కథల విశిష్టతను విశ్వమానవీయ పీఠికపై నిలబెట్టే దిశగా ఒక చిన్న ప్రయోగం చేయబడింది. దీనివల్ల ఒగ్గు కథలను మరిన్ని భాషల్లోకి పరిచయం చేయాలనే ఆసక్తి పెరుగుతుందని ఆశించవచ్చు. భవిష్యత్తు పరిశోధనలకు ఇది ఒక పునాది అయ్యి, జానపద కళారూపాల అనువాదానికి మరింత వ్యవస్థాత్మక దృష్టికోణాన్ని అందించగలదని నమ్ముతున్నాను.

ఈ పరిశోధన ఒక అంతిమ దశ కాదుగాని, అనేక కొత్త ప్రశ్నలకు దారి తీసే ప్రారంభ దశ అవుతుంది అనుకుంటున్నాను. ఒగ్గు కథల విస్తృత ప్రయోగపరిమితులపై ఇంకా విశేష అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది ఇది పీజీ సిద్ధాంత గ్రంథం అవ్వటం చేత నా పరిశోదన పరిధుల మేరకు పరిశీలించాను. భాషాంశాలు, సాంస్కృతిక అంశాలు అను నేపథ్యాల్లో ఈ జానపద కళారూపాలలో ఒకటైన ఒగ్గు కథకి సంబంధించిన ఈ ఒగ్గు కథ అనువాదం తులనాత్మక అనుశీలన అను సిద్ధాంత గ్రంథం విభిన్న జానపద కళారూపాల అనువాద ప్రయోగాలను గురించి పరిశోదన చేయడానికి పునాదిగా ఉపయోగపడుతుందని భావిస్తున్నాను.

ఉపయుక్త గ్రంథాలు

1. ఐవిర్, వ్లాదిమిర్. *Procedures and strategies for the translation across cultures*. న్యూ ఢిల్లీ: బహ్రీ పబ్లికేషన్స్.

2. భిక్షు, N. J. A. *Theatrical Study of Oggu Katha A Narrative Folk Form of a Pastoral Community in Andhra Pradesh*(పిహెచ్ డి సిద్ధాంత గ్రంథం), హైదరాబాద్ విశ్వవిద్యాలయం:2000.

3. భుజంగరెడ్డి, బాణాల. *సాహిత్యానువాదంలో సమస్యలు*. హైదరాబాదు: సాయి తిరుమల ప్రింటర్స్, 1968.

4. రామారావు, చేకూరి. *భాషాంతరంగం: భాషా నిర్మాణ వ్యాసాలు*. హైదరాబాదు: పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం, 1975.

5. రంగారావు. *The classic Telugu Short stories*. న్యూ ఢిల్లీ: పెంగ్విన్ బుక్స్.

6. సరిత, ధరంసోత్. *వరంగల్ జిల్లా ఒగ్గు కథలు – పరిశీలన*. పిహెచ్ డి సిద్ధాంత గ్రంథం: హైదరాబాదు విశ్వవిద్యాలయం, 2023.

7. శంకరనారాయణ, పి. *ఇంగ్లీషు – ఇంగ్లీషు – తెలుగు నిఘంటువు*. విజయవాడ: విక్టరీ పబ్లిషర్స్, 2007.

YOUR DISSERTATION DESERVES RECOGNITION, NOT A PLACE IN A STOREROOM

Publish Your Dissertation as a Book through the Emerging Scholars Series

Transform your thesis or dissertation into a professionally published scholarly work and increase its academic visibility and impact.

Benefits

- 📚 ISBN Registration*
- 🆔 Crossref DOI Assignment
- 🟢 ORCID Integration
- 🎓 Google Scholar Discoverability
- 📈 Enhanced Citation Opportunities
- 🌍 Wider Academic Reach and Recognition
- 🔓 Long-Term Preservation and Accessibility

Publication Options

Jnanasetu Repository	Jnanasetu Repository Publication with an ISBN
✓ Crossref DOI Assignment ✓ Online Archiving and Preservation ✓ Academic Visibility ✓ Citations	✓ ISBN Registration ✓ Crossref DOI Assignment ✓ Professional Book Publication ✓ Global Accessibility ✓ Academic Visibility ✓ Citations

Looking to Publish Research Articles?

Researchers and scholars may also submit manuscripts to **Jnanasetu Journals** for quality-focused scholarly publication.

✓ Peer-Reviewed Journals
✓ DOI Assignment
✓ Open Access Publishing
✓ Academic Visibility
✓ Timely Editorial Processing

We Also Publish

📖 Edited Books

📚 Scholarly Monographs

📝 Conference Proceedings

🔬 Academic Journals

For more details:

Press	jnanasetupress.com	support@jnanasetupress.com
Repository	jnanaseturepository.com	support@jnanaseturepository.com
Journals	jnanasetujournals.com	support@jnanasetujournals.com

ఒగ్గు కథ అనువాదం - తులనాత్మక అనుశీలన

BOOK SUMMARY

ఈ పుస్తకం తెలంగాణకు చెందిన ప్రముఖ జానపద కళారూపమైన ఒగ్గు కథను కేంద్రంగా తీసుకొని రూపొందించిన తులనాత్మక పరిశోధన గ్రంథం. ఇందులో ఒగ్గు కథ చరిత్ర, కళాకారుల సంప్రదాయం, భాషా మరియు సాంస్కృతిక విశిష్టతలను విశ్లేషించారు. అలాగే తెలుగు నుంచి ఆంగ్లానికి అనువదించే ప్రక్రియలో ఎదురయ్యే భాషాపరమైన, సాంస్కృతిక సవాళ్లు మరియు వాటి పరిష్కారాలను సమగ్రంగా చర్చించారు.

By:

MILKURI RAMYA

https://orcid.org/0009-0000-2695-4310

Book DOI: https://doi.org/10.66483/ess.ed.2026.0004

eISBN: 978-81-686924-7-3

Emerging Scholar Series (ESS)

The Emerging Scholar Series publishes high-quality dissertations, theses, and research monographs by early-career researchers. The series aims to enhance the visibility, accessibility, and scholarly impact of emerging academic work through professional publication and global dissemination.

www.jnanasetupress.com